www.quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.

తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476 క్విక్ టుడే తెలుగు దినపత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 188 | శనివారం, మార్చి 30 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

## బిఆర్ఎస్‌కు

# గోడదెబ్బ..చెంపదెబ్బ



- ఇద్దరు సీనియర్లు పార్టీ వీడడంతో షాక్
- కెకె, కడియం కుటుంబం దెబ్బతో నిస్పృహ
- రాజకీయ బేహారులంటూ మండిపడ్డ కెటిఆర్
- కొత్తతరం నాయకత్వాన్ని తయారు చేస్తామని ప్రకటన

**హైదరాబాద్,మార్చి29క్విక్ టుడే :** అధికార పార్టీ విసురుతున్న వలలో బిఆర్ఎస్ చేపలు పడుతూనే ఉన్నాయి. దేశంలో ప్రస్తుతం ఇవే రాజకీయాలు నడుస్తున్నాయి. గతంలో కెసిఆర్ విసిరిన వలనే ఇప్పుడు సిఎం రేవంత్ రెడ్డి విసురుతున్నారు. తాజాగా తెలంగాణ రాజకీయాలు అనూహ్య పరిణామాల దిశగా నడుస్తున్నాయి. ఎవరూ ఊహించని విధంగా కేశవరావు, ఆయన కుమార్తె మేయర్ విజయలక్ష్మి, మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే కడియం శ్రీహరితో పాటు ఆయన కుమార్తె డాక్టర్ కావ్య కాంగ్రెస్‌లో చేరబోతున్నారు. ఈ క్రమంలో ఇంతపెద్ద ధక్కా బిఆర్ఎస్‌కు తగులుతుందని ఎవరూ ఊహించి ఉండరు.
కాంగ్రెస్ ఆహ్వానం మేరకు స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్‌లో చేరనున్నారు. తన కూతురు కావ్య సహా సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారు. వరంగల్ పార్లమెంట్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా ఇద్దరిలో ఒకరికి ఛాన్స్ ఇచ్చే అవకాశం ఉంది. కాంగ్రెస్‌లో కడియం చేరికతో రాజకీయ సమీకరణాలు మారనున్నాయి. కడియం శ్రీహరి బీఆర్ఎస్ ను వీడటంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆ పార్టీకి గట్టి దెబ్బే తగిలే అవకాశం



ఉంది. ఇప్పటికే పలువురు నేతలు పార్టీని వీడారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ అధిష్టానం.. లోక్‌సభ ఎన్నికల్లో అభ్యర్థి కోసం అన్వేషణ చేస్తోంది. ఈ క్రమంలో మాజీమంత్రి ,నటుడు బాబూ మోహన్‌కు కెసిఆర్ ఫోన్ చేసి ఆహ్వానించినట్లు సమాచారం. బిఆర్ఎస్‌లో చేరితే వరంగల్ టిక్కెట్ ఇస్తానని అన్నట్లుగా సమచరం. ఆయన నేడోరేపో పార్టీలో చేరి వరంగల్ టిక్కెట్ సాధించవచ్చు. ఆయన గోల్ కూడా వరంగల్ నుంచి పోటీ చేయడం కనుక ఇద్దరి లక్ష్యం నెరవేరుతుంది. మొత్తంగా పార్లమెంట్ ఎన్నికల ముందు బీఆర్ఎస్(ఃఖా)కు షాకుల మీద షాకులు తగులుతున్నాయి. ఇప్పటికే కీలక నేతలందరూ వరుసగా కాంగ్రెస్, బీజేపీ పార్టీల్లో చేరుతున్న విషయం తెలిసిందే. ఇదేకోవలో వరంగల్ లోక్‌సభ అభ్యర్థి కడియం కావ్య కూడా బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరనున్నట్లు ప్రకటించడం పెద్ద దెబ్బే. వరంగల్ పార్లమెంట్ స్థానం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ నుంచి తప్పుకుంటు న్నట్లు కడియం కావ్య స్పష్టం చేశారు. బీఆర్ఎస్ చీఫ్, మాజీ సీఎం కేసీఆర్‌కు ఈ విషయంపై కావ్య లేఖ రాశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం, పార్టీకి జనాదరణ కరువైన నేపథ్యంలో ఎంపీ ఎన్నికల్లో పోటీ నుంచి తప్పుకుంటున్నట్టు కావ్య ప్రకటించారు. ఈ క్రమంలోనే స్టేషన్ ఘన్‌పూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కూడా కాంగ్రెస్‌లో చేరనున్నారు. పార్లమెంట్ బరిలో వరంగల్ కాంగ్రెస్ నుంచి కడియం శ్రీహరి లేదా కావ్యకు టికెట్ ఇచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. తాజా ఘటనలపై ఎక్స్‌లో స్పందించిన బీఆర్ఎస్ వర్కింగ్

మిగతా 2లో...

## ఫోన్‌ట్యాపింగ్‌లో

## కేటీఆర్ చిప్పకూడు

# తినాల్సిందే

- సిగ్గులేకుండా ట్యాప్ చేశామని చెప్పడం అహంకారమే
- వందరోజుల పాలనలో ప్రజల సమస్యలకు ప్రాధాన్యం
- ఉద్యోగులకు ఠంచన్‌గా జీతాలు ఇస్తున్నాం
- వాల్మీకి బోయల సమస్యలు పరిష్కరిస్తాం
- గాంధీభవన్‌లో మీడియాతో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,మార్చి29క్విక్ టుడే :**
ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కొంతమంది ఫోన్‌లు విన్నామని కేటీఆర్ అంటున్నారని, అలా చేసి ఉంటే చర్లపల్లి జైలులో చిప్పకూడు తినాల్సి వస్తుందని హెచ్చరించారు. గతంలోనే ఫోన్ ట్యాపింగ్ జరుగుతుందని.. తాము ప్రతిక్షంలో ఉన్నప్పుడు ఫిర్యాదు చేసినా అధికారులు ఎవరూ పట్టించు కోలేద న్నారు. పొరపాట్లు చేయ్యొద్దని గతంలో చెప్పినా అధికారులు వినిపించుకోకుండా ఫోన్ ట్యాపింగ్ చేశారన్నారు.



మిగతా 2లో...




- కాంగ్రెస్‌లో చేరికపై ఇరు నేతల చర్చలు

**హైదరాబాద్,మార్చి29క్విక్ టుడే :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో రాజ్యసభ సభ్యుడు కే.కేశవరావు భేటీ అయ్యారు. డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డితో కలిసి సీఎం నివాసానికి వెల్లిన కేకే.. ముఖ్యమంత్రితో పార్టీ చేరికకు సంబంధించిన అంశాలపై చర్చించినట్లు తెలుస్తున్నది. తాను బీఆర్ఎస్ నుంచి సొంతగూటికి చేరుతున్నట్లు కెకె ఇప్పటికే ప్రకటించిన విషయం విదితమే. ఆయన కూతురు, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి కూడా కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారు. ఇటీవల వారితో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షి కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలోకి తిరిగిరావాలని ఆహ్వానించారని చెప్పారు. దీంతో 84 ఏండ్ల వయసులో

మిగతా 2లో...

## ఫోన్ ట్యాపింగ్ కేసులో

# సంచలనం

- టెలిగ్రాఫ్ యాక్ట్ కింద కేసును నమోదు
- దేశంలో తొలి కేసుగా గుర్తింపు
- ఇద్దరు అధికారులకు ఐదురోజుల కస్టడీ

**హైదరాబాద్,క్విక్ టుడే :** గత కొన్ని రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా ఫోన్ ట్యాపింగ్ కేసు వ్యవహారం సంచలనంగా మారింది. ఈ ఫోను ట్యాపింగ్ కేసుపై శుక్రవారం అధికారికంగా బంజారా హిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. టెలిగ్రాఫ్ యాక్ట్ కింద కేసును నమోదు చేశారు. దేశంలోనే తొలిసారిగా టెలిగ్రాఫ్ యాక్ట్ కింద కేసు నమోదు అయ్యింది. రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపుతున్న ఫోన్ ట్యాపింగ్ కేసు.. శుక్రవారం దేశ వ్యాప్తంగా ఒక్కసారిగా వెలుగులోకి వచ్చింది. టెలిగ్రాఫ్ యాక్ట్ కింద నమోదైన తొలి కేసుగా ఈ ఫోన్ ట్యాపింగ్ కేసు గుర్తింపు పొందింది.
టెలిగ్రాఫ్ యాక్ట్ కింద బంజారా హిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి నాంపల్లి కోర్టులో మెమో దాఖలు చేశారు. కేసులో ఏ3గా ఉన్న సిటీ టాస్క్ పోర్స్ మాజీ డీఎస్పీ రాధాకిషన్ రావును శుక్రవారం నాంపల్లి కోర్టులో పోలీసులు హాజరుప రచగా.. కోర్టు ఆయనకు 14 రోజుల రిమాండ్ విధించింది. ఏప్రిల్ 11వ తేదీ వరకు రిమాండ్ విధించింది.

మిగతా 2లో...

## బిఆర్ఎస్ బాటలోనే

# కాంగ్రెస్

- పార్లమెంట్ ఎన్నికల తరవాత కాంగ్రెస్ ఔట్
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్య

**మహబూబ్‌నగర్,క్విక్ టుడే :** గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేసే సత్తా కాంగ్రెస్‌కు లేదని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ వచ్చే ఎన్నికల తర్వాత మరింత బలహీనపడే అవకాశం ఉందన్నారు. తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తోందని ఎద్దేవా చేశారు. శుక్రవారం నాడు బీజేపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మరోసారి దేశానికి ఎవరు ప్రధాని కావాలో ప్రజలు నిర్ణయం తీసుకున్నారని.. అందుకు మోదీనే సరైన నాయకుడిగా గుర్తించారని తెలిపారు. కర్ణాటకలో 90 శాతం ఎంపీ స్థానాలు బీజేపీ గెలుస్తోందని తెలిపారు. హైదరాబాద్‌లో రియాల్టర్లు, బిల్డర్లను, వ్యాపారులను సీఎం రేవంత్‌రెడ్డి రాహుల్ గాంధీ ట్యాక్స్ కోసం వేధిస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్‌లో చేరాలని సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేలను బెదిరిస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు విచారణ కోల్డ్ స్టోరేజ్‌లో ఉందన్నారు. ఫోన్



ట్యాపింగ్ వ్యవహారంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని చెప్పారు. విద్యుత్ కోతలు మొదలయ్యాయని.. తాగునీటి ఎద్దడి నెలకొందని అయినా ప్రభుత్వానికి పట్టింపులేదని అన్నారు. రాష్ట్రంలో దొంగలు పోయి.. గజదొంగలు వచ్చారని ఎద్దేవా చేశారు. గత కాంగ్రెస్ పాలనలో రూ. 12 లక్షల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో

మిగతా 2లో...



## కాంగ్రెస్ వల్లనే

# తెలంగాణ వచ్చింది

- కడియంను పార్టీలోకి ఆహ్వానించిన దీపాదాస్
- అంగీకరించిన కడియం, కావ్యలు

**హైదరాబాద్,మార్చి29క్విక్ టుడే :** కాంగ్రెస్ వల్లనే తెలంగాణ వచ్చిందని, ఈ నిజాన్ని ఎవరూ కాదనలేరని బిఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ కే. కేశవరావు అన్నారు. తెలంగాణ పునర్నిర్మాణం చేయాలన్న మాజీ సీఎం కేసీఆర్ స్లోగన్‌తోనే ఇన్నాళ్లు బీఆర్ఎస్‌లో ఉన్నానని చెప్పారు. నిజానికి తెలంగాణ రాగానే ఆనాటి

మిగతా 2లో...

## బీఆర్ఎస్ పార్టీకి ఎంపీ కె కేశవరావు

# రాజీనామా

**హైదరాబాద్,క్విక్ టుడే :** లోక్ సభ ఎన్నికలకు ముందే కేసీఆర్ కు మరో భారీ షాక్ తగిలింది. వరుసపెట్టి ఒక్కో కీలక నేత కారు దిగుతున్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీకి ఎంపీ కె. కేశవరావు రాజీనామా చేశారు. శుక్రవారం హైదరాబాద్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేసిన ఆయన బీఆర్ఎక్ పార్టీకి రాజీనామా



మిగతా 2లో...



## మాడు పగిలే ఎండలు..

### తెలంగాణలో పెరుగుతోన్న ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్,మార్చి29క్విక్ టుడే :** తెలంగాణ వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. సాధారణం కన్నా రెండు నుంచి మూడు డిగ్రీలు అధికంగా నమోదవుతున్నాయి. శుక్రవారం ఆదిలాబాద్‌లో 43.3, నల్గొండ జిల్లా నాంపల్లిలో 43,

మిగతా 2లో...

# మండలంలో చర్చిలలో గుడ్ ఫ్రైడే వేడుకలు



**గుండాల, క్విక్ టుడే :**
గుండాల మండలంలోని బండ కొత్తపెల్లి పెద్దపడి శాల వస్తా కొండూర్ తుర్కలశాపురం గుండాల గంగాపురం వేలమజాల అనం తా రం సుద్దాల బ్రాహ్మణపల్లి గ్రామాలలో గుడ్ ఫ్రైడే సందర్భంగా చర్చిల్లో ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా చర్చి లో ఉన్న పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు పాల్గొని ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డెన్నిస్ రెడ్డి, చిన్నపరెడ్డి, రాజారత్నం, రాజయ్య, పులి నరసయ్య, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి ఎంపీగా చామల కిరణ్ కుమార్ రెడ్డిని

# భారీ మెజార్టీతో గెలిపించాలి

### యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు అట్ల పృథ్వీ రెడ్డి



**గుండాల, క్విక్ టుడే :** చామల కిరణ్ కుమార్ రెడ్డి భువనగిరి పార్లమెంట్ టికెట్ కేటాయించినందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కు యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు అట్ల పృథ్వీ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. అట్ల పృథ్వీ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో నిబద్ధతతో కష్టపడి పనిచేసే వారికి అధిష్టానం తగిన గుర్తింపు ఇస్తుందని మరోమారు రుజువైందని అన్నారు. చామల కిరణ్ కుమార్ రెడ్డి గత 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాలలో పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేశారని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల కంటే రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి కిరణ్ కుమార్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన భువనగిరి పార్లమెంట్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

**(మొదటి పేజీ తరువాయి)**

## బిఆర్ఎస్‌కు గోడదెబ్బ..

ప్రెసిడెంట్ కేటీఆర్ జరగుతున్న పరిణామాలపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. శూన్యం నుంచే సునామీ సృష్టించిన కేసీఆర్ ఇప్పుడు జరుగుతున్న పరిణామాలకు బెదిరిపోతారా అంటు ప్రశ్నించారు. అసాధ్యం అనుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ధీశాలి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అని కొనియాడారు. ఒక్కడుగా బయలుదేరి లక్షల మంది సైన్యాన్ని తయారు చేసి, ఎన్నో అవమానాలు, ద్రోహాలు, కుట్రలు, కుతంత్రాలు అన్నిటిని ఛేదించిన ధీరత్వం కేసీఆర్‌దన్నారు. ఆలాంటి ధీరుడిని కొన్ని కప్పదాట్లు, ద్రోహపు ఎత్తుగడలతో దెబ్బ తీయాలనుకునే రాజకీయ బేహారులకు తెలంగాణ ప్రజలే జవాబు చెబుతారన్నారు. ప్రజా ఆశీర్వాదం, మద్దతుతో 14 ఏళ్లు పోరాడి, ఉద్యమ పార్టీగా తెలంగాణను సాధించి.. తెచ్చుకున్న తెలంగాణ దశను, దిశను మార్చి కోట్లాది మంది జీవితాల్లో వెలుగులు నింపిన కేసీఆర్‌ని, బీఆర్ఎస్ పార్టీని ప్రజలే గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటారన్నారు. నికార్సైన కొత్తతరం నాయకత్వాన్ని తయారు చేస్తామని.. పోరాట పంథాలో కదం తొక్కుతామని కేటీఆర్ తెలిపారు. తండ్రిని ఆకాశానికి ఎత్తేశారు. అక్కడితో ఆగిపోని కేటీఆర్ నేతలపై కూడా సెటైర్లు వేశారు. ద్రోహులకు ప్రజలే బుద్ధిచెబుతారంటూ ఫైర్ అయ్యారు. కచ్చితంగా కేసీఆర్‌ను ప్రజలే కాపాడుకుంటారని అన్నారు. ఆలాంటి ధీరుడిని కొన్ని కప్పదాట్లు, ద్రోహపు ఎత్తుగడలతో దెబ్బ తీయాలనుకునే రాజకీయ బేహారులకు తెలంగాణ ప్రజలే జవాబు చెప్తారు. నాయకత్వం తయారు చేయడం కేసీఆర్‌కు కొత్త కాదని... లక్షల మందిని ఉద్యమంవైపు పరుగులు పెట్టించిన కేసీఆర్ వెనక్కి తగ్గబోరని ఆన్నారు కేటీఆర్. కచ్చితంగా కొత్త నాయకత్వం తయారు చేసుకొని ప్రజల తరపున పోరాటం చేస్తామంటున్నారు. 'నికార్సైన కొత్తతరం నాయకత్వం తయారుచేస్తాం, పోరాట పంథాలో కదం తొక్కుదాం' అని పోస్టు చేశారు.

## ఫోన్‌ట్యాపింగ్‌లో కెటిఆర్

తప్పులు చేసినందుకే కొందరు అధికారులు జైలుకు వెళ్లారన్నారు. కేటీఆర్ బరితెగించి మాట్లాడుతున్నారని, ఇప్పటి కైనా అహంకారం తగ్గించుకోవాలన్నారు. కుటుంబ సభ్యుల ఫోన్ కాల్స్‌ను ట్యాప్ చేయాల్సిన అవసరం ఏమిటన్నారు. ఎవరైనా ఇతర కుటుంబ సభ్యుల కాల్స్ వింటారా అని రేవంత్ ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ జరుగుతోందన్నారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ వందరోజుల పాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తాము అమలు చేసిన పథకాలకు దేశ వ్యాప్తంగా ప్రశంసలు లభిస్తున్నాయని చెప్పారు. ఢిల్లీలో ఇతర రాష్ట్రాల నేతలను కలిసినప్పుడు తెలంగాణ గురించి చర్చించుకుంటున్నారన్నారు. వంద రోజులపాటు పూర్తిగా అభివృద్ధిపైనే దృష్టి సారించామన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకటో తేదీన ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామని తెలిపారు. మొదటి నెల 4వ తేదీన, రెండో నెల ఒకటో తేదీన జీతాలు ఇచ్చామన్నారు. ప్రజా సమస్యలపై వచ్చిన వారందరినీ కలిసి వారి సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో తన ఇంటికి వచ్చి కలుస్తున్న ప్రజల సమస్యలు విని.. పరిష్కరిస్తు న్నామన్నారు. గత ప్రభుత్వం ఓట్లు వేసిన ప్రజలను బయట పెట్టిందని ఆరోపించారు. మహబూబ్ నగర్ జిల్లాలో కాంగ్రెస్‌ను ఓడించి రేవంత్ రెడ్డిని బలహీనపర్చే కుట్ర జరుగుతోందని రేవంత్ ఆరోపించారు. కాంగ్రెస్‌ను ఓడించేందుకు బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కయ్యాయన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డితో..

తిరిగి సొంత ఇంటికి వెళ్లాలన్న ఆలోచన తనకు కూడా కలిగిందని కేకే అన్నారు. బీఆర్ఎస్‌లో తనకు సముచిత గౌరవం దక్కిందని, పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ తనకు గౌరవం ఇచ్చారని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు కూడా తనను బాగా చూసుకున్నారని అన్నారు. తాను, తన కుమార్తె, హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి కాంగ్రెస్‌లోకి వెళ్లాలన్న ఆలోచనతో ఉన్నామని చెప్పారు. తన కుమారుడు విప్లవ్ బీఆర్ఎస్‌లోనే కొనసాగుతానని చెప్పాడని వెల్లడించారు. కేకే నిన్న బీఆర్ఎస్‌కు గుడ్ బై చెప్పిన విషయం తెలిసిందే. చనిపోయే వరకూ కాంగ్రెస్ లోనే ఉంటానని కేకే తెలిపారు. రేపు ఆయన కాంగ్రెస్‌లో చేరనున్నారు. కేకే కాంగ్రెస్ పార్టీలో చేరనుండటంతో ఒక్కసారిగా రాష్ట్రంలో కలకలం ప్రారంభమైంది.

## కాంగ్రెస్ వల్లనే తెలంగాణ వచ్చింది

టిఆర్ఎస్‌ను కాంగ్రెస్‌లో విలీనం చేస్తామని చెప్పిన మాట కూడా వాస్తవమని అన్నారు. శుక్రవారం నాడు తన నివాసంలో కేశవరావు మీడియాతో మాట్లాడుతూ... 85 ఏళ్లున్న తాను 55 ఏళ్లు కాంగ్రెస్‌లో పని చేశానని అన్నారు. సీడబ్ల్యూసీ మెంబర్‌గా, నాలుగు రాష్ట్రాల ఇన్‌చార్జిగా కాంగ్రెస్ తనకు చాలా ప్రాధాన్యం ఇచ్చిందని గుర్తుచేసుకున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కాంగ్రెస్ కొంత ఆలస్యం చేయడం వల్ల ఆ పార్టీతో తనకు కొంత తేడా వచ్చిందని కేశవరావు చెప్పారు. తెలంగాణ గురించి కేసీఆర్ ఆలోచించక ముందే తాము ఆలోచించామని అన్నారు. తన కొడుకు విప్లవ కుమార్ కోరిక మేరకు ఆనాడు టీఆర్ఎస్‌లో చేరినట్లు చెప్పారు. చాలా బాధతో తాను ఆనాడు కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చానని అన్నారు. పాటలు, ధర్నాల వల్లనో తెలంగాణ రాలేదన్నారు. పార్లమెంట్‌లో ఫైట్ చేయడం వల్ల తెలంగాణ వచ్చిందన్నారు. బీఆర్ఎస్ ఓటమికి కేసీఆర్ కారణం తెలుసుకోని.. పార్టీని సరి చేసుకోవాలని చెప్పారు. ఆయన కుటుంబం పార్టీని నడుపుతుందన్న మెసేజ్ ప్రజల్లోకి బలంగా వెళ్లడంతో అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ పార్టీని దెబ్బతీసిందని చెప్పారు. యువకులను ముందు పెట్టి బీఆర్ఎస్ పార్టీని నడిపించాలని చెప్పారు. 13 ఏళ్ల తీర్థయాత్ర తర్వాత తాను తిరిగి సొంత ఇంటికి చేరుకునే సమయం వచ్చిందని వివరించారు. తన కూతురు శనివారం కాంగ్రెస్‌లో చేరుతున్నారని కేశవరావు ప్రకటించారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలనం

ప్రస్తుతం అతన్ని పోలీసులు చంచల్ గూడ జైలుకు తరలించనున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసును దర్యాప్తు చేస్తున్న కొద్దీ రోజురోజుకీ కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ కేసులో ఎవరెవరు భాగస్వాములు అయ్యారనే విషయాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. ప్రస్తుతం పోలీసుల కస్టడీలో ఉన్న మాజీ డీఎస్పీ ప్రణీత్ రావు విచారణలో ఒక్కో విషయం వెల్లడిస్తున్నారు. ప్రతిపక్ష నేతలు, ప్రజా సంఘాలు నేతలు, పారిశ్రామిక వేత్తలను టార్గెట్ చేసుకుని ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడినట్లు ప్రణీత్ రావు తెలిపారు. ఈ కేసులో తనతో పాటుగా నాటి ఇంటెలిజన్స్ చీఫ్ ప్రభాకర్ రావు కీలకంగా వ్యవహరించినట్లు వెల్లడించారు. దీంతో పోలీసులు ప్రభాకర్ రావును ఏ1గా గుర్తించి కేసు నమోదు చేశారు. ప్రణీత్(ఏ2), సిటీ టాస్క్ పోర్స్ మాజీ డీఎస్పీ రాధాకిషన్ రావును(ఏ3), భూపాలపల్లి అడిషనల్ ఎస్పీ భుజంగరావును ఏ4గా, తిరుపతన్నను ఏ5గా గుర్తించి పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అయితే ఏ3గా ఉన్న రాధాకిషన్ రావును శుక్రవారం నాంపల్లి కోర్టులో పోలీసులు హాజరుపరచగా.. కోర్టు ఆయనకు 14 రోజుల రిమాండ్ విధించింది.

## బీఆర్ఎస్ పార్టీకి ఎంపీ కె కేశవరావు

చేసినట్లు వెల్లడించారు. దీంతో పాటుగా కేసీఆర్ కుటుంబంపై కూడా కేకే కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే రాష్ట్ర అధికార పార్టీ కాంగ్రెస్ లో చేరుతున్నట్లు కె. కేశవరావు గురువారం అధికారికంగా వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్న ఆయన కేసీఆర్ కుటుంబంపై పలు వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అధిష్ఠానం టీఆర్ఎస్ కంటే ముందే తెలంగాణ కోసం ఆలించించిందని వెల్లడించారు. ఈ విషయంపై కాంగ్రెస్ ఫోరం ఫర్ ముందే ఆలోచనలు చేసిందని గుర్తుచేశారు.బాగారెడ్డి ఛైర్మన్ గా సీఎఫ్ టీ ఏర్పాటు జరిగిందని.. అప్పుజే 42 మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేస్తామని సోనియాకు లేఖ రాశారని గుర్తు చేశారు.

## బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్

డబుల్ డిజిట్ సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. కేంద్రంలో బీజేపీ పాలన నాలుగు ప్రధాన అంశాలపై సాగుతుందని అన్నారు. భవిష్యత్‌లో ఎట్టి పరిస్థితిల్లోనూ ఎరువుల ధరలు పెంచరాదని కేంద్రం నిర్ణయించిందని అన్నారు. రైతులకు ఇబ్బంది కలగకుండా వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేలా కేంద్రం అన్ని విధాలా సహకరిస్తుందని చెప్పారు. మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ లోక్‌సభ స్థానాల్లో బీజేపీ గెలుస్తుందని కిషన్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## మాడు పగిలే ఎండలు..

గద్వాల్ 42.8, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా దనొరాలో 42.7, రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం కేతిరెడ్డిపల్లిలో 42.7 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్టు రాష్ట్ర అభివృద్ధి ప్రణాళిక సొసైటీ తెలిపింది. ఏప్రిల్ ఒకటి, రెండు తేదీల్లో రాష్ట్రంలో వడగాల్పులు వీస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఒకటిన ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, కరీంనగర్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వడగాల్పులు వీచే అవకాశముందని వెల్లడించింది. 2న ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, కరీంనగర్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వడగాల్పులు వీచే అవకాశం ఉన్నట్టు తెలిపింది.

# ఫోన్ ట్యాపింగ్ ఏ రాష్ట్రంలోనూ లేదు

### మంత్రి కోమటిరెడ్డి ఘాటు విమర్శలు

**హైదరాబాద్,మార్చి29:** బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ గతంలో చేసిన పాపాలే.. ప్రస్తుతం ఆయన్ని చుట్టుముడుతున్నాయని సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఆయన మీడియా ప్రతినిధులతో చిట్ చాట్‌గా మాట్లాడారు. గతంలో కేసీఆర్ పాలనను ఈ సందర్భంగా ఆయన తూర్పారబెట్టారు. యాదగిరిగుట్ట పేరు మార్చడమే కేసీఆర్ చేసిన మొదటి తప్పు అని ఆయన స్పష్టం చేశారు. దేవుడిపేరుతో అక్రమాలు,అవినీతికి తెగించారని మండిపడ్డారు. కేసీఆర్ చేసిన పాపాల వల్లే రాష్ట్రంలో కరువు వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే వర్షం.. వర్షం అంటే కాంగ్రెస్ పార్టీ అన్నట్లుగా ఉండేదని... కానీ కేసీఆర్ పాలనలో అలా లేదని చెప్పారు. ఎండిన పంటలను చూస్తుంటే ఏడుపు వస్తోందన్నారు. ఇక దేవుడి పేరు పెట్టి కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించి సర్వనాశనం చేశారంటూ కేసీఆర్‌పై నిప్పులు చెరిగారు. మా జిల్లాను నాశనం చేసి మళ్లీ ఏ మొఖం పెట్టుకోని నల్గొండ వస్తారంటూ కేసీఆర్‌ను ఆయన సూటిగా ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా కేసీఆర్ అధికారులతో సైతం పాపపు పనులు చేయించారన్నారు. దీంతో ఆ పాపంలో భాగస్వామ్యులైన అధికారులు నిద్రపోవడం లేదని చెప్పారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అందరికి ఇండ్లు ఇచ్చామని.. అయితే కేసీఆర్ ఎవరికి ఇండ్లు ఇచ్చారో ఎవ్వరికీ తెలియదంటూ కోమటిరెడ్డి పేర్కొన్నారు.










జన్మదిన, వివాహ పదవీ విరమణ శుభాకాంక్షలు
ఉద్యోగం, వ్యాపారం రియల్ ఎస్టేట్ బహిరంగ ప్రకటనలు
జయంతి, వర్ధంతి శ్రద్ధాంజలి, నిర్యాణము
అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

## సిపిఎం గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు

**గుండాల, క్విక్ టుడే :** ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని సిపియం గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం గుండాల మండల కేంద్రంలో పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించక పోవ డంతో దళారులకు ధాన్యాన్ని అమ్మి రైతులు నష్టపోతున్నారని ప్రభుత్వం మద్దతు ధర కల్పించి పీఏసీఎస్ సెంటర్ల ద్వారా ధాన్యం కొనుగోళ్ళు వెంటనే ప్రారంభించి రైతులను ఆదుకోవాలని కోరారు.ఆరుకాలం కష్టపడి,పెట్టుబడి పెట్టి,భూగర్భ జలాలు అడుగంటి,నీటి ఎద్దడితో కొంత భాగం పంటలు ఎండిపోయాయని,దానికి తోడు వరి కోతలు ప్రారంభమైనా ప్రభుత్వం సకాలంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయక పో వడంతో దళారులు రంగంలోకి దిగి కేవలం 1900లకే క్వింటాలు ధర చొప్పున తరుగు,హమాలి,కమిషన్ పేరుతో, దాదాపు నాలుగు వందల రూపాయలు తగ్గించి రైతుల వద్ద కొనుగోళ్ళు చేస్తున్నారని అన్నారు.ఇప్పటికే పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులు అకాల వర్షాలు పడితే మరింత నష్టం కలిగిస్తాయని భయంతో దళారులకు తక్కువ ధరకే అమ్ముతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గుండాల మండల



పరిధిలో వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, గన్ని బ్యాగులు, లారీల కొరత లేకుండా,మిల్లు యాజమానుల నుండి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని, ధాన్యం అమ్మిన రైతుల ఖాతాల్లో వెంటనే డబ్బులు జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మంచి నీటి సరఫరా లేక ప్రజల ఇక్కట్లు

**ముందస్తు ప్రణాళికా లేని మున్సిపాలిటీ అధికారులు**

**వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి మంచినీరు అందించాలి**

**సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుగ్యాల సుధాకర్**

**మణుగూరు మార్చి 29, క్విక్ టుడే న్యూస్ :** మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాల్లో ప్రజలకు మంచినీరు లేక గత మూడు రోజులుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మున్సిపల్ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టకపోవడం వలన ఈ పరిస్థితి నెలకొందని దీనికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ప్రజలకు వెంటనే మంచినీరు అందించాలని సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుగ్యాల సుధాకర్ మున్సిపల్ అధికారులను డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం ఎండాకాలం ప్రారంభం కాగానే నీటి ఎద్దడి ఈ విధంగా ఉంటుందని ముందే తెలిసినా, సంబంధిత మున్సిపల్ అధికారులు ఎలాంటి జాగ్రత్త చర్యలు చేపట్టకపోవడం దురదృష్ట కరమన్నారు . గోదావరిలో మంచినీరు పాయ ఎండిపోతుందని , దీనివలన మంచినీళ్లు అందడం లేదని, తెలిసిన అధికారులు ముందస్తు చర్యలు చేపట్టలేదు అన్నారు. మూడు రోజులుగా మంచినీరు అందించే పరిస్థితి లేదని, ఓ వైపు ఎండల తీవ్రత పెరగడంతో, ప్రజలు మంచినీరు లేక అల్లాడుతున్నారని, మంచినీటి పన్ను కడుతున్నప్పటికీ నీరు అందించడంలో అధికారులు విఫలమవుతున్నారని తీవ్రంగా విమర్శించారు. ప్రజల దాహార్తిని తీర్చాల్సిన మున్సిపాలిటీ అధికారులు ఏమాత్రం పట్టింపులేదని, ఇప్పటికైనా తక్షణమే స్పందించి ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసి మున్సిపాలిటీ గ్రామాల ప్రజలు దహార్తిని తీర్చి మంచినీరు అందించాలని ,భవిష్యత్తులో ఈలాంటి జరగకుండా, తగిన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమైక్య



రాష్ట్ర ఉపాధ్యక్షులు సోందే కుటుంబరావు , కార్యవర్గ సభ్యులు తోట రమేష్, ఎస్వి నాయుడు, జక్కుల రాజబాబు ,రాయల భిక్షం ,కొత్తపల్లి సీతారాములు, కన్నెబోయిన ప్రసాద్, మంద కోటి, ఆదర్ల రాములు, రావుల రాములు, తదితరులు పాల్గొన్నారు.

# అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ స్థలం

**- రెవెన్యూ అధికారులకు కాసుల వర్షం కురిపిస్తున్న ధరణి మార్పుల చట్టం - జర్నలిస్టులకు తిపాధించిన ఇండ్ల స్థలాన్ని అక్రమార్కులకు పట్టా చేసే కుట్ర - అధికార పార్టీ అండదండలతో వెలుగులోకి వచ్చిన అన్యక్రాంతం వ్యవహారం**

**క్విక్ టుడే, మార్చి 29 (చెన్నూరు) :**

చెన్నూరు పట్టణ పరిధిలో ప్రభుత్వ స్థలాలకు రక్షణ లేకుండా పోయింది కొత్తగా వచ్చిన ధరణి మార్పుల చట్టంలో భాగంగా సంబంధిత అధికారులు అధికార పార్టీ అండదండలతో పలు ప్రభుత్వ స్థలాలను అన్యక్రాంతం చేసేందుకు సైతం కుట్రలు పన్నుతూ లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్న ఉదంతం వెలుగులోకి వచ్చింది. చెన్నూరు శివారులోని సర్వే నెం 863లో గల ప్రభుత్వ స్థలాన్ని పదేళ్ల క్రితం జర్నలిస్టుల ఇంటి స్థలాలకై ప్రతిపాధించగా నేడు స్థానిక తహసీల్దార్ మామూళ్ళ మత్తులో అట్టి స్థలాన్ని కొత్తగా వచ్చిన ధరణి మార్పుల చట్టంలో భాగంగా అక్రమార్కులకు అడ్డ దారిన పట్టా చేసేందుకు గానూ కుట్ర పన్నిన వ్యవహారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది పదేళ్ల క్రితం అట్టి స్థలాన్ని జర్నలిస్టుల ఇంటి స్థలాలకై ప్రతిపాధించగా పదేళ్ల నుండి పలువురు జర్నలిస్టులు అట్టి స్థలాన్ని అక్రమార్కుల చెర నుండి కాపాడుతున్న నేపథ్యంలో కొందరు అక్రమార్కులు కోట్ల రూపాయలు విలువ చేసే అట్టి స్థలంపై కన్నేసి కబ్జా చేసే కుట్ర పన్నారు నేడు అధికార పార్టీకి చెందిన ఓ బడా నాయకుడి అండదండాలతో కొత్త ప్రభుత్వం తీసుకు వచ్చిన ధరణి మార్పుల చట్టంలో భాగంగా అక్రమార్కుల వద్ద ఎలాంటి పత్రాలు లేనప్పటికీ మిస్సింగ్ సర్వే నెంబరుగా పేర్కొని అట్టి స్థలాన్ని 863/2, 869/41/2 అనే సర్వే నెంబర్లను సృష్టించి అట్టి ప్రభుత్వ స్థలాన్ని అక్రమార్కుల పేరున పట్టా చేసేందుకు గానూ 25లక్షల రూపాయలకు ఒప్పందం కుదిర్చుకున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు గత ప్రభుత్వ హయాంలో అక్రమార్కులు అట్టి ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించేందుకు ఎన్ని పన్నాగాలు పన్నినప్పటికీ అట్టి స్థలాన్ని స్థలాన్ని ఆక్రమించడం విఫలం కాగా నేడు అధికార పార్టీ అండదండలతో దాదాపు 90 శాతం పట్టా చేసేందుకు కుట్ర జరిగేలా పలు దస్తావేజులు తగాయారైనట్లు సమాచారం ప్రభుత్వ స్థలాలకు రక్షణ కల్పించాల్సిన సంబంధిత అధికారులే అక్రమార్కులకు కొమ్ము కాస్తూ ప్రభుత్వ స్థలాలను అన్యక్రాంతం చేయడంలో సహకరించడం శోచనీయం అధికార పార్టీ నేతలతో పాటు పలువురు పేరు మోసిన పాత్రికేయులు సైతం అక్రమార్కులు ఎర వేసిన మామూళ్లకు అలవాటు పడి తోటి పాత్రికేయులకు అన్యాయం చేస్తున్నారని స్థానికంగా చర్చనీయంశంగా మారింది గత ఎమ్మెల్యే అట్టి స్థలాన్ని అక్రమార్కుల చెర నుండి కాపాడేందుకు ప్రత్యేక చొరవ తీసుకోగా ఇప్పటి ఎమ్మెల్యే ప్రభుత్వ స్థలాలపై నిర్లక్ష్యం వహిస్తున్న కారణంగా అక్రమార్కులు హద్దులు దాటుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా ప్రభుత్వ స్థలాలకు రక్షణ కల్పించి





మామూళ్ళ మత్తులో ప్రభుత్వ స్థలాలను అన్యక్రాంతం చేసేందుకు కుట్ర పన్నుతున్న సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**ప్రభుత్వ స్థలాలపై రక్షణ కల్పించడంలో అధికారులు విఫలం**
**- సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బోడెంకి చందు**

అధికారం చేతుల్లో ఉందనే అహంకారంతో పలువురు అక్రమార్కులు ప్రభుత్వ స్థలాలపై కన్నేసి కబ్జా చేసే ప్రయత్నాలు చేస్తుండగా, ప్రభుత్వ స్థలాలకు రక్షణ కల్పించాల్సిన సంబంధిత అధికారులే అక్రమార్కులతో చేస్తులు కలిపి మామూళ్ళ మత్తులో ప్రభుత్వ స్థలాలను అన్యక్రాంతం చేసేందుకు కుట్ర పన్నుతున్నారు కొత్తగా వచ్చిన ధరణి మార్పుల చట్టంలో భాగంగా పదేళ్ల క్రితం జర్నలిస్టుల ఇంటి స్థలాలకై ప్రతిపాధించిన ప్రభుత్వ స్థలాన్నే అన్యక్రాంతం చేసేందుకు సంబంధిత అధికారులు కుట్ర పన్నారు పదేళ్లుగా అక్రమార్కుల చెర నుండి కాపాడుతూ వస్తున్న జర్నలిస్టులకే మోసం చేసేందును సంబంధిత అధికారులు పూనుకోవడం సిగ్గుచేటు ఇప్పటికైనా ప్రభుత్వ స్థలాలకు రక్షణ కల్పించడమే కాక అక్రమార్కుల చెర నుండి ప్రభుత్వ స్థలాలను అన్యక్రాంతం కాకుండా చూసి అట్టి స్థలాన్ని ఆక్రమించే ప్రయత్నం చేస్తున్న అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో తీవ్ర ఆందోళనలు చేపడతాం.

**విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటాం**
**- మల్లికార్జున్, తహసీల్దార్ చెన్నూరు**

జర్నలిస్టులకై ప్రతిపాదించిన ప్రభుత్వ స్థలానికి సంబంధించి పలు దస్తావేజులు తయారు చేసినట్లు నా దృష్టికి రాలేదు ప్రభుత్వ స్థలాలకు రక్షణ కల్పించడం మా బాధ్యత అలా కాకుండా ప్రభుత్వ స్థలాలను అన్యక్రాంతం చేసే కుట్ర పన్నితే ఎంతవరైనా ఉపేక్షించం జర్నలిస్టులకు ప్రతిపాదించిన స్థలం కబ్జా విషయంలో విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటాం.

# తరుగు పేరుతో రైతులను ఇబ్బందులు పెట్టొద్దు

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అల



**మణుగూరు మార్చి 29, క్విక్ టుడే న్యూస్ :** భద్రాద్రికొత్తగూడెం,ధాన్యం తూకంలో తరుగు పేరుతో రైతులను ఇబ్బందుదులకు గురిచేస్తే మిల్లర్లు, కొనుగోలు కేంద్రాల ఇన్చార్జీలపై చర్యలు తీసుకుంటామని భద్రాద్రికొత్తగూడెం కలెక్టర్ ప్రియాంక అల హెచ్చరించారు. కలెక్టరేట్లో ధాన్యం కొనుగోళ్లపై పలు శాఖల అధికారులతో ఆమె సమీక్షించారు. ఈ యాసంగి నుంచి ఐరీస్ ద్వారా ధాన్యం సేకరణ పద్ధతిని అమలు చేస్తున్నామని చెప్పారు. జిల్లాలో 128 ధాన్యం కొనుగోళ్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాకు రూ. 2,203, బీ గ్రేడ్ రకానికి రూ. 2,183 మద్దతు ధర చెల్లించనున్నట్టు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. అనంతరం ధాన్యం మద్దతు ధరలు, నాణ్యతా ప్రమాణాలతో రూపొందించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ప్రోగ్రాంలో అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్, డీఆర్డీవో విద్యాచందన, పౌరసరఫరాల సంస్థ మేనేజర్ త్రినాథ్, పౌరసరఫరాల అధికారి రుక్మిణి, డీసీవో కుర్షీద్, డీఏవో బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాలను సందర్శించిన మణుగూరు డీఎస్పీ



**మణుగూరు మార్చి 29, క్విక్ టుడే న్యూస్ :** పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ మండల ంలోని మారుమూల గిరిజన గ్రామాలైన మనుబోతుల గూడెం గ్రామ పంచా యతీలోని గుత్తి కోయ గ్రామాలను, వేములూరు, గొందిగూడెం గ్రామాలను గురువారం మణుగూ రు డిఎస్పి రవీందర్ రెడ్డి సందర్శించి అక్కడ పోలింగ్ బూత్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ఎలాంటి సమస్యలు లేకుండా, ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. పోలింగ్ బూత్ ల దగ్గర ఏలాంటి సమస్యలు ఉన్న ముందస్తు కలెక్టర్ దృష్టిలో ఉంచి వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. ఎవరైనా చట్టవిరుద్ధంగా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఒక గ్రామం అభివృద్ధి చెందాలంటే ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా ఉన్నప్పుడే గ్రామము, జిల్లా అభివృద్ధి చెందుతుందని కావున ప్రజలంతా వర్గ బేధాలు లేకుండా శాంతియుతంగా ఒకరితో ఒకరు కలిసి మెలిసి సామరస్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి, ఎస్సై తిరుపతిరావు, టి ఎస్ పి పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేతకానిలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

**చెన్నూర్, మార్చి 29, క్విక్ టుడే న్యూస్ :**
రాష్టంలో ఒక ఎమ్మెల్యే గా ఒక ఎంపీ గా అవకాశం ఇవ్వక పొగ కనీసం కార్పొరేషన్ చైర్మనలలో అవకాశం ఇవ్వలేదు నేతకానీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసింది.రాష్ట్ర వ్యాప్తంగా అనేక సామజిక వర్గాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సి నేతకానీ వర్గాలను విస్మరించింది రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సామాజిక వర్గాలను కలిపి 37 మంది వివిధ కార్పొరేషన్లకు చైర్మన్ పదవులు సైతం కేటాయించింది కానీ ఇరవై లక్షల జనాభా కలిగి ఉన్న ఎ స్సి నేతకానీలకు కనీస గుర్తింపు ఇవ్వలేదు మరియు నామినేషన్ పదవులు కేటాయించలేదు ఇప్పటికయినా నేతకానీలకు గుర్తింపు ఇవ్వకపోతే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి వ్యతిరేకంగా తగిన బుద్ధి చెప్పడం జరుగుతుంది అలాగే బీజేపీ పార్టీ నేతకానీలను గుర్తించి పెద్దపెల్లి పార్లమెంట్ బీజేపీ ఎంపీ అభ్యర్థి గా గోమాస శ్రీనివాస్ కు ఇవ్వడం జరిగింది కావున నేతకానీ



కులం వారు ఈసారి బీజేపీ పార్టీ కి ఓటు వేసి మన గోమాస శ్రీనివాస్ ను గెలిపిద్దాం అని తెలంగాణరాష్ట్ర నేతకానీ మహర్ హక్కుల పరిరక్షణ సంగం మంచిర్యాల జిల్లా అదేక్ష్యుడు పొట్టల నాగరాజు పిలుపుని ఇవ్వడం జరిగింది.

# చెన్నూర్ ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే వివేక్



**చెన్నూర్, మార్చి 29, క్విక్ టుడే న్యూస్ :** చెన్నూర్ లోని పెద్ద మసీద్ వద్ద ఇఫ్తార్ విందులో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి , పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి వంశీ కృష్ణ గారు ఎండ్ ఫెయిజ్ తదితరులు పాల్గొన్నారు.

# టెకీలకు గుడ్ న్యూస్

## : టీసీఎస్ ఫ్రెషర్స్ నియామక ప్రక్రియ షురూ




**హైదరాబాద్ :**టెకీలకు దేశీ ఐటీ దిగ్గజం టీసీఎస్ తీపికబురు అందించింది. 2025 ఆర్థిక సంవత్సరంలో ఫ్రెషర్ హైరింగ్ పక్రియను టీసీఎస్ ప్రారం భించింది. టీసీఎస్ నేషనల్ క్వాలిఫైయర్ టెస్ట్ (టీసీఎస్ ఎన్‌క్యూటీ)కి ఏప్రిల్ 10 వరకూ దరఖాస్తులను స్వీకరించనున్నట్టు కంపెనీ అధికారిక కెరీర్ వెబ్‌సైట్ వెల్లడించింది. టీసీఎస్‌లో ప్రైమ్, డిజిటల్, నింజా రోల్స్‌కు నియామక ప్రక్రియను టీసీఎస్ ఎన్‌క్యూటీ సరళీకరిస్తుందని కంపెనీ పేర్కొంది.ఒకే పరీక్షతో టీసీఎస్ అసెస్‌మెంట్ ప్రక్రియను ప్రక్షాళన చేసింది. 2024 గ్రాడ్యుయేటింగ్ బ్యాచ్‌లో తగిన అభ్యర్ధులను గుర్తిం చేందుకు ఈ సమగ్ర విధానం సమర్ధవంతంగా పనిచేస్తుందని కంపెనీ పేర్కొంది. ఇక ఫ్రెష ర్స్‌కు ఎన్ని సీట్లు అందుబాటులో ఉన్నాయనే వివరాలను ఇప్పటివరకూ టీసీఎస్ వెల్లడ ించలేదు. గత ఏడాది 40,000 వరకూ ఖాళీలున్నాయని టీసీఎస్ పేర్కొంది.నింజా విభాగంలో అభ్యర్ధులకు రూ. 3.36 లక్షల వేతనం ఉంటుందని, డిజిటల్, ప్రైమ్ క్యాటగిరీ అభ్యర్ధులకు రూ. 7 లక్షల నుంచి రూ. 9-11.5 లక్షల వరకూ వేతన ప్యాకేజ్ ఉంటుందని భావిస్తున్నారు. కాగా, ఉద్యోగుల సంఖ్య కుదింపు ఆలోచన లేదని, సిబ్బంది సంఖ్యను పెంచుతామని గత నెలలో టీసీఎస్ సంకేతాలు పంపింది. నియామక ప్రక్రియను నిలువరించే ఆలోచనలు లేవని నాస్కామ్ కార్యక్రమం వేదికగా టీసీఎస్ సీఈవో కే. కృతివాసన్ ఇటీవల స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థుల కొరత : బీజేపీ



**హైదరాబాద్ :**కాంగ్రెస్ పార్టీని నిధుల కొరత వెంటాడటం లేదని, ఆ పార్టీకి అభ్యర్థుల కొరత ఉందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి షెహజాద్ పూనావాలా ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఐటీ నోటీసుల జారీపై ఆ పార్టీ నేతలు గగ్గోలు పెడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తాను రాజ్యాంగానికి, దేశ చట్టా లకు అతీతమని భావిస్తోందని ఆరోపిం చారు. పన్ను ఎగవేసి అసత్యాలు చెబుతూ బాధితులమని సానుభూతి సంపాదించవచ్చనేది కాంగ్రెస్ ఆలోచనని పూనావాలా అన్నారు. సామాన్య ప్రజలు పన్నులు కడుతుంటే కాంగ్రెస్ మాత్రం వీవీఐపీ క్యాటగిరీగా భావిస్తోందని దుయ్యబట్టారు. వారి దోపిడీ పట్టుబడగానే పన్ను చెల్లించేందుకు వెనుకాడుతున్నారని అన్నారు.2021లో నోటీసులు వచ్చినా దాన్ని సవాల్ చేయడంలో కాంగ్రెస్ జాప్యం చేసిందని, ఆపై సవాల్ చేసిన తర్వాత వారికి ఉపశమనం లభించలేదని తెలిపారు. ప్రధాని మోదీ, బీజేపీని గుడ్డిగా వ్యతిరేకించే కాంగ్రెస్ నేతలు ఇప్పుడు దేశ వ్యవస్థలపైనా దాడికి తెగబడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది కాంగ్రెస్ అసహనాన్ని వెల్లడిస్తోందని అన్నారు. కాంగ్రెస్ ఎంపీ ధీరజ్ సాహు నివాసంలో రూ. 350 కోట్లు పట్టుబడ్డాయని, వారి ఎంపీల వద్ద చాలా డబ్బు ఉందని, ఇది నిధుల సమస్య కాదని ఆ పార్టీకి అభ్యర్థుల కొరత ఉందని ఆయన వ్యాఖ్యానించారు.


# సైదాబాద్‌లో చైన్ స్నాచింగ్..

## వెంబడించి దొంగను పట్టుకున్న ఇద్దరు యువకులు



**హైదరాబాద్ :** సైదాబాద్ పరిధిలో చైన్ స్నాచిం గ్ ఘటన చోటు చేసుకుంది. ఓ వృద్ధుడి మెడలో నుంచి 2 తులాల బంగారు గొలుసు లాక్కొని పారిపోతుండగా, దొంగను ఇద్దరు యువకులు వెంబడించి పట్టుకున్నారు. అనం తరం పోలీసులకు దొంగను అప్పగిం చారు. లవివరాల్లోకి వెళ్తే.. మాదన్నపేటకు చెందిన ప్రకాష్(61) వెల్డింగ్ వ్యాపారం నిర్వహిస్తుంటాడు. శుక్రవారం సాయంత్రం సైదాబాద్ శంఖేశ్వర్ బజార్ పెట్రోల్ బంక్ వద్ద కారులో దిగుతుండగా ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ఆటోలో వచ్చి ప్రకాష్ చుట్టూ తిరుగుతూ భయభ్రాంతులకు గురి చేసి మెడలో ఉన్న 2 తులాల బంగారు గొలుసును లాక్కొని పారిపోయారు. దీంతో ఆ వృద్ధుడు వారిని పట్టుకునే క్రమంలో కింద పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. అది గమనించిన ఇద్దరు యువకులు ఆ దొంగలను వెంబడించి ఒక దొంగను పట్టుకున్నారు. మరో దొంగ ఆటోలో పారిపోయాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఫ్రూట్ సమోసా టేస్ట్ చేస్తారా..!



**హైదరాబాద్ :** ఇంటర్‌నెట్‌లో ఆమ్లెట్ మోమోస్ నుంచి వాటర్‌మెలన్ పాప్‌కార్న్, దహి మ్యాగీ, గులాబ్ జామూన్ నూడుల్స్ వర కూ ఇలా ఎన్నో చిత్ర విచిత్ర ఫుడ్ కాంబి నేష న్‌లు, ఫుడ్ ఎక్స్‌పరిమెంట్స్‌తో కూడిన వీడి యోలు సందడి చేస్తుంటాయి. ఇక లేటెస్ట్‌గా మోటివేషనల్ స్పీకర్ గౌరవ్ ఖన్నా తాను ఫ్రూట్ సమోసాను ఎంజాయ్ చేసిన వీడియోను నెట్టింట విడుదల చేశారు.ఈ క్లిప్‌లో తన కారు సీటులో కూర్చున్న గౌరవ్ ఖన్నా తాను న్యూఢిల్లీ పశ్చిమ్ విహార్‌లో ఉన్నానని చెప్పడం వినిపిస్తుంది. ఆపై సమోసాలో ఏముందోనని దాని పైపొర తీసి పరిశీలిస్తాడు. సమోసాలో పొటాటో స్టఫ్ ఉంది, ఫ్రూట్స్ లేవని చెబుతాడు. సమోసాలు కేవలం ఆలూ స్టఫ్‌తోనే చేస్తారు..ఫ్రూట్ సమోసా అంటూ ఏమీ ఉండదు..మీరు ఫ్రూట్ సమోసా గురించి లోతుగా ఆలోచిస్తుండాలి అని చివర్లో ట్విస్ట్ ఇస్తాడు.లోతుగా ఆలోచించడాన్ని ఆంగ్లంలో ముల్ ఓవర్ అంటారని ముగిస్తాడు. ఈ వీడియోపై నెటిజన్ల నుంచి మిశ్రమ స్పందన లభించింది. బ్రదర్ మీరు ఇలాంటి ఐడియాలు ఇవ్వకండి%ా%ఎవరో ఒకరు ఫ్రూట్ సమోసా తయారుచేస్తారని ఓ యూజర్ కామెంట్ చేయగా, చివర్లో మంచి ట్విస్ట్ ఇచ్చారని మరో యూజర్ రాసుకొచ్చారు. పీతంపురలో ఇప్పటికే ఫ్రూట్ సమోసాలు చేస్తున్నారని మరో యూజర్ కామెంట్ చేశారు.

# రబ్రీ దేవి మాదిరిగా సీఎం పదవి కోసం సునీతా కేజ్రీవాల్

## సిద్ధమవుతోంది: హర్దీప్ సింగ్



**న్యూఢిల్లీ:** ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ భార్య సునీతా కేజ్రీవాల్‌ను రబ్రీ దేవి మాదిరిగా కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీ పోల్చారు. సీఎం పదవి చేపట్టేందుకు ఆమె సిద్ధమ వుత ున్నదని అన్నారు. ఢిల్లీలో బీజేపీ ఎన్నికల కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన హర్దీప్ సింగ్ ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. బీహార్‌లో ఆర్జేడీ చీఫ్, మాజీ సీఎం లాలూ ప్రసాద్ యాదవ్ అరెస్ట్ తర్వాత తన భార్య రబ్రీ దేవిని సీఎంగా చేశారని తెలిపారు. అదే మాదిరిగా అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్ నేపథ్యంలో ఆయన భార్య సునీతా కేజ్రీవాల్ సీఎం రేస్‌లో ఉన్నారని చెప్పారు. 'మీరు చెప్పే మేడమ్ బహుశా బీహార్‌లో రబ్రీ దేవి మాదిరిగానే ఈ (సీఎం) పదవిని చేపట్టడానికి సిద్ధమవుతున్నారు' అని అన్నారు.కాగా, అవినీతికి వ్యతిరేకంగా ఉద్యమం చేస్తున్నామని చెప్పిన అరవింద్ కేజ్రీవాల్ రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత ఇవాళ ఎవరితో కలిశారు? అని కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ ప్రశ్నించారు.

# దానం నాగేందర్ ఎంపీగా పోటీ చేస్తే సమస్యలు కొని తెచ్చుకున్నట్లే!

హైదరాబాద్ : ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయడంపై రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పందించారు.

దానం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయకుండా ఎంపీగా పోటీ చేస్తే సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉందన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలిచి రాజీనామా చేయకుండా మరో పార్టీ గుర్తుపై పోటీ చేస్తే లీగల్‌గా సమస్యలు వస్తాయన్నారు.కాగా, దానం కాంగ్రెస్‌లో చేరడంపై మొదటి ఆ పార్టీ నాయకులు,

కార్యకర్తలు వ్యతిరేకిస్తున్నారు. తనను సికింద్రాబాద్ లోక్‌సభ స్థానం నుంచి

బరిలో నిలపడంపై స్థానిక నాయకులు ఏ మాత్రం జీర్ణించు కోలేక పోతున్నారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశాకే పోటీ చేయాలని

ఆ పార్టీ నేత రాజు యాదవ్ హైకోర్టులో కేసు వేసిన విషయం తెలిసింది. దానం పోటీపై ఆ పార్టీ హైకమాండ్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనని అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.



# కోవిడ్ సమయంలో ఐటీ జాబ్ కోల్పోయింది..

# దొంగగా మారిన టెక్కీ అరెస్ట్

**హైదరాబాద్ :** కోవిడ్ సమయంలో ఐటీ జాబ్ కోల్పోయిన టెక్కీ దొంగగా మారింది. పేయింగ్ గెస్ట్ (పీజీ) వసతి గృహాల నుంచి విలువైన ల్యాప్‌టాప్‌లను చోరీ చేస్తున్నది. తన రాష్ట్రానికి వెళ్లి వాటిని విక్రయిస్తున్నది. ఫిర్యాదు అందుకున్న పోలీసులు పక్కా ఆధారాలతో ఆమెను అరెస్ట్ చేశారు. కోవిడ్ సమయంలో ఐటీ జాబ్ కోల్పోయింది.. దొంగగా మారిన టెక్కీ అరెస్ట్‌బెంగళూరు: కోవిడ్ సమయంలో ఐటీ జాబ్ కోల్పోయిన టెక్కీ దొంగగా మారింది.

పేయింగ్ గెస్ట్ (పీజీ) వసతి గృహాల నుంచి విలువైన ల్యాప్‌టాప్‌లను చోరీ చేస్తున్నది. తన రాష్ట్రానికి వెళ్లి వాటిని విక్రయిస్తున్నది. ఫిర్యాదు అందుకున్న పోలీసులు పక్కా ఆధారాలతో ఆమెను అరెస్ట్ చేశారు. 26 ఏళ్ల జస్సీ అగర్వాల్, ఐటీ సంస్థలో జాబ్ కోసం ఉత్తరప్రదేశ్‌లోని నోయిడా నుంచి కర్ణాటక రాజధాని బెంగళూరు వచ్చింది. అయితే కరోనా సమయంలో ఐటీ ఉద్యోగం కోల్పోయింది.కాగా, జస్సీ అగర్వాల్ ఆ తర్వాత చోరీల బాటపట్టింది. పేయింగ్ గెస్ట్ వసతి గృహాల నుంచి ఖరీదైన ల్యాప్‌టాప్‌లు, గాడ్జెట్లు, మొబైల్ ఫోన్లు చోరీ చేస్తున్నది. వాటిని నోయిడాకు తీసుకెళ్లి బ్లాక్ మార్కెట్ విక్రయిస్తున్నది. పేయింగ్ గెస్ట్ వసతి గృహంలో ఉండే ఒక మహిళ తన ల్యాప్‌టాప్ చోరీపై ఫిర్యాదు చేసింది.మరోవైపు సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా జస్సీ అగర్వాల్‌ను నిందితురాలిగా పోలీసులు గుర్తించారు. మార్చి 26న ఆమెను అరెస్ట్ చేశారు. రూ.15 లక్షలకు పైగా విలువైన 24 ల్యాప్‌టాప్‌లు, గాడ్జెట్లను స్వాధీనం చేసుకున్నారు. పలు



సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కడియం నమ్మక ద్రోహి..

# ఎంతో మందిని బలిపశువులను చేశాడు

## : దాస్యం వినయ్ భాస్కర్

**వరంగల్:** కడియం శ్రీహరి కోసం బీఆర్ఎస్ చాలా మంది నాయకులను కోల్పోయిందని మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ విమర్శించారు. సిట్టింగ్ ఎమ్మెల్యే రాజయ్యను కాదని కడియానికి స్టేషన్ ఘన్‌పూర్ టికెట్‌ను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇచ్చారని చెప్పారు. పార్టీ నేతలతో కలిసి ఆయన వరంగల్‌లో మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి పార్టీ మారాలన్నారు. కడియం శ్రీహరికి ప్రజాబలం ఉంటే రాజీనామా చేసి గెలవాలని డిమాండ్ చేశారు. ఆయన ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు.

కడియం ఏ పార్టీలో ఉన్నా కార్యకర్తలను అణచివేశారని ఆరోపించారు. ఆయన ఎంతో మందిని బలిపశువులను చేశారని విమర్శించారు. కడియం కావ్య తీరు బాధ కలిగించిందని చెప్పారు. శ్రీహరి నమ్మక ద్రోహి అని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ పార్టీతో కుమ్మక్కై కుట్రలు చేస్తున్నారని విమర్శించారు.వరంగల్‌లో జరుగుతున్ పరిణామాలకు కడియం బాధ్యులని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. జిల్లా రాజకీయాలను కడియం భ్రష్టుపట్టించాని ఫైర్ అయ్యారు. గులాబీ కోటలో చీడపురుగులా కడియం చేరారని విమర్శించారు. ఆయనకు సిగ్గు, శరం ఉంటే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.కాగా, కడియం శ్రీహరి తన కుమార్తెతో కలిసి పార్టీ మారుతున్నారని తెలియడంతో.. బీఆర్ఎస్ కార్యకర్తలు



ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శ్రీహరి ఫొటోలను తొలగించారు. ఫెక్సీలపై ఉన్న ఆయన ఫొటోలపై పార్టీ స్టిక్కర్లను అంటించారు. కడియం డౌన్‌డౌన్ అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు.

# రైతుల తరపున పేగులు తేగేదాక కొట్లాడుతాం

## ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి

**సూర్యాపేట :** ఎస్సారెస్పీ కింద నీళ్లు ఇస్తాం పంటలు వేసుకోండని చెప్పి మరి ప్రభుత్వం రైతులను నిలు వునా మోసం చేసింది. నేడు సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలో ఎక్కడ చూసినా ఎండిపోయిన పంట పొలాలే దర్శనమిస్తున్నాయని ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం తుంగతుర్తి మండలం వెలుగుపల్లి, మొండి కుంట తండా గ్రామాల్లో ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించారు.ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయం, ప్రాజెక్టులు, నీళ్లపై కాంగ్రెస్ ప్రభుత్వానికి కనీస అవగాహన లేదన్నారు. ఎస్సారెస్పీ కింద కాళేశ్వరం నీళ్లతో గత నాలుగేళ్లుగా వరుసగా రెండు పంటలకు నీళ్లు ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ పార్టీది. రైతులు కోట్ల రూపాయల అప్పుల్లో కురుకుపోయారు. ఆయినా ప్రభుత్వానికి సోయిలేదని మండిపడ్డారు.ఇది కాలం తెచ్చిన కరువు కాదు, కాంగ్రెస్ తెచ్చిన కరువు అని ఆరోపించారు. రైతుల తరఫున పేగులు తేగేదాక దాక కొట్లాడుతామని స్పష్టం చేశారు .ప్రభుత్వం మెడలు వంచి నష్టపరిహారం అందించేంతవరకు మా పోరాటం ఆగదు. ఈ సమయంలో కూడా కాళేశ్వరం లో నీళ్లు ఎత్తి పోసి




నీళ్లు అందించే అవకాశం వున్నా కావాలని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని మండిపడ్డారు.జిల్లా మంత్రులు ఎండిన పొలాల వద్దకు పోకుండా రేవంత్ బూట్లు తుడుస్తున్నారని ఘాటుగా విమర్శించారు. జిల్లా మంత్రులు%ా% కోమటిరెడ్డి లాంటి చిల్లర నాయకుడుకి కేసీఆర్‌ని విమర్శించే స్థాయి లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే కరువు పైన సర్వే చేయించి రైతులని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్, తదితరులు ఉన్నారు.

# బీజేపీతో జతకట్టిన ప్రఫుల్ పటేల్.. క్లిన్ చిట్ ఇచ్చిన సీబీఐ, కేసు మూసివేతకు రిపోర్ట్

**న్యూఢిల్లీ:** మహారాష్ట్రకు చెందిన నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) అజిత్ పవార్ వర్గం నేత ప్రఫుల్ పటేల్ ఎలాంటి తప్పు చేసినట్లు సాక్ష్యాలు లేవని సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) తేల్చింది. ఎయిర్ ఇండియాకు విమానాలు లీజు ఇవ్వడంలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణల కేసు ముగింపు కోసం కోర్టుకు నివేదిక సమర్పించింది. మహారాష్ట్రలోని బీజేపీ ప్రభుత్వంలో భాగంగా ఉన్న అజిత్ పవార్ వర్గం నేత ప్రఫుల్ పటేల్‌కు ఈ మేరకు క్లిన్ చిట్ ఇచ్చింది. దీంతో బీజేపీ తీరుపై విమర్శలు వెల్లువెత్తాయి.కాగా, యూపీఏ ప్రభుత్వం హయాంలో ఎన్సీపీ నేత ప్రఫుల్ పటేల్, పౌర విమానయాన మంత్రిగా ఉన్నారు. 2006లో నాలుగు బోయింగ్ 777లను ఐదేళ్లపాటు ఎయిర్ ఇండియా లీజుకు తీసుకుంది.


2007 జూలై నుంచి కొత్త విమానాలు పొందాల్సి ఉంది. అయితే లీజు నిర్ణయం వల్ల ఐదు బోయింగ్ 777, ఐదు బోయింగ్ 737 విమానాలను 2007 నుంచి 2009 వరకు ఆ సంస్థ నిర్వహించలేదు.మరోవైపు దీని వల్ల ఎయిర్ ఇండియాకు రూ.840 కోట్లు నష్టం వాటిల్లడంతోపాటు ఆ సంస్థ ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా దెబ్బ తీసిందని విమర్శలు వచ్చాయి. విమానాలు లీజుకు ఇచ్చిన ప్రైవేట్ పార్టీలకు బాగా లబ్ధిచే కూరిందని, ప్రఫుల్ పటేల్ తన పదవిని దుర్వినియోగం చేశారని ఆరోపణలు వచ్చాయి. దీంతో 2017లో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కేసు నమోదు చేసిన సీబీఐ దీనిపై దర్యాప్తు చేప ట్టింది.కాగా, గత ఏడాది జూలైలో ఎన్సీపీలో తిరుగుబాటు చేసిన అజిత్ పవార్, తన వర్గంతో కలిసి బీజేపీ, షిండే ప్రభుత్వంలో చేరారు. ఈ నేపథ్యంలో ఎయిర్ ఇండియాకు విమానాల లీజు కేసులో ప్రఫుల్ పటేల్ 'ఎలాంటి తప్పు చేసినట్లు రుజువులు' లేవని సీబీఐ తేల్చింది. ఈ కేసు దర్యాప్తు ముగింపు కోసం ఢిల్లీలోని ప్రత్యేక కోర్టుకు



నివేదిక సమర్పించింది. అయితే కేసు మూసివేత రిపోర్ట్‌ను ఆమోదించాలా లేదా దర్యాప్తును కొనసాగించాలా అన్నది సీబీఐ ప్రత్యేక కోర్టు నిర్ణయించనున్నది.

# కేకేపై ఆయన కుమారుడి ఇంట్రెస్టింగ్ కామెంట్స్

**హైదరాబాద్ :**తన తండ్రి కే.కేశవరావు బీఆర్ఎస్ పార్టీని వీడటం బాధగా ఉందని ఆయన కుమారుడు విప్లవ్‌కుమార్ అన్నారు. ఈ వయసులో పార్టీ మారడం ఏంటని ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ కష్టకాలంలో ఉన్నప్పుడు ఒక సీనియర్ నాయకుడిగా అధినేత కేసీఆర్‌కు అండగా ఉండాల్సిందిపోయి.. పార్టీని వీడటం సరికాదని సూచించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో విప్లవ్‌కుమార్ మాట్లాడారు.కేశవరావు పదవుల కోసం కాంగ్రెస్‌లోకి వెళ్తున్నారని తాను అనుకోవడం లేదని విప్లవ్ కుమార్ స్పష్టం చేశారు. ఈ వయసులో ఆయనకు ఎలాంటి పోస్టులు అవసరం లేదని.. తన జీవితంలో ఎన్నో పదవులను అనుభవించారని తెలిపారు. ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీకి ఆయన అవసరం ఉందని విప్లవ్‌కుమార్ అభిప్రాయపడ్డారు. ఈ సమయంలో కేసీఆర్‌కు సలహాదారుడిగా ఉండి.. బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వాల్సిందని చెప్పారు. పొన్నాల లక్ష్మయ్య బీఆర్ఎస్‌లోకి వచ్చినప్పుడు ఈ వయసులో పార్టీ మారడమేంటని ఆయన గురించి రేవంత్ రెడ్డి బూతులు మాట్లాడారని.. ఇప్పుడు కేశవరావును ఎలా పార్టీలోకి పిలిచారని ప్రశ్నించారు. ఇన్నేండ్లు ఒకే పార్టీలో తామంతా సంతోషంగా ఉన్నామని.. కానీ ఇప్పుడు తమ కుటుంబాన్ని రేవంత్ రెడ్డి విభజించాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పార్టీ మారే ఆలోచనపై పునరాలోచన చేయాలని కేశవరావును విప్లవ్‌కుమార్ రిక్వెస్ట్ చేశారు. బీఆర్ఎస్‌లోనే కొనసాగాలని కోరారు. ప్రస్తుతం పార్టీకి మీరు కావాలని.. మీకు పార్టీ కావాలని వ్యాఖ్యానించారు. జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి బీఆర్ఎస్ నుంచే రాజకీయాల్లోకి వచ్చారని ఆయన గుర్తు చేశారు. 2016, 2021లో కార్పొరేటర్‌గా ఎంపికయ్యారని.. పార్టీ అధినేత ఆమెను జీహెచ్ఎంసీ మేయర్‌ను చేశారని అన్నారు. పార్టీ మనకు ఎంత చేసినప్పుడు మనం పార్టీతోనే ఉండటం సమంజసమని అన్నారు. ఆత్మగౌరవం ఉంటే పార్టీ ఇచ్చిన పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్‌లోకి వెళ్లాలని డిమాండ్



చేశారు.దానం నాగేందర్ నమ్మదగిన మనిషి కాదని విప్లవ్ కుమార్ తెలిపారు. ఆయన్ను చిన్నప్పటి నుంచి చూస్తున్నానని.. ఆయన ఎప్పుడూ ఒక పార్టీలో ఉండరని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత బీజేపీ అధికారంలోకి వస్తే అందులోకి వెళ్తారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ తనకు తండ్రి కంటే ఎక్కువ.. ఆయన కోసం ఏమైనా త్యాగం చేస్తా అని మాట్లాడిన దానం నాగేందర్.. ఇప్పుడు పార్టీ మారారని అన్నారు. పార్టీని వదిలి వెళ్లే వాళ్లు తమ పదవులకు రాజీనామా చేయాలని సూచించారు.

# ఏపీలో మంత్రులు, ఎమ్మెల్యేల అవినీతిపై లక్షలాధి ఫిర్యాదులు

## : నాదెండ్ల మనోహర్

**అమరావతి :** వైసీపీ జగన్ పాలనలో మంత్రులు, ఎమ్మెల్యేల అవినీతి పై లక్షలాధి ఫిర్యాదులు వస్తే వారిపై చర్యలు ఎందుకు తీసుకోలేదని జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ఆరోపించారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.ఐదేళ్ల పాలనలో ఏసీబీకి 8.03 లక్షల ఫిర్యాదులు వచ్చాయని, మంత్రులు, వారి ఫేషిలపై 2.06 లక్షలు, ఎమ్మెల్యేల అవినీతిపై 4.39 లక్షల ఫిర్యాదులు వస్తే ఏసీబీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. పాలన పారదర్శకంగా జరుగుతుందని, అవినీతి లేకుండా పథకాలు అందుతున్నాయని వైఎస్ జగన్ సొంతగా సర్టిఫికేట్ ఇచ్చుకుంటున్నారని ఎద్దేవా చేశారు. సీఎం పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. అన్ని శాఖల్లోనూ అవినీతి పెరిగిపోయిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో రూ.2,500 కోట్లు ఖర్చుతో గేదెలు కొనుగోలు చేశామని ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందని ఏ గ్రామంలోనూ గేదెలు పంచిన దాఖలాలు లేవని మండిపడ్డారు.ఈనెల 30 నుంచి పవన్‌కల్యాణ్ నియోజకవర్గ ప్రచారాలుజనసేన అధినేత పవన్‌కల్యాణ్ ఈనెల 30 నుంచి 10 నియోజకవర్గాల్లో ప్రచార కార్యక్రమంలో పాల్గొంటున్నారని ఆయన వెల్లడించారు. 30 నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు పిఠాపురం నియోజకవర్గంలో, 3న



తెనాలి, 4న నెల్లిమర్ల, 5న అనకాపల్లి నియోజకవర్గంలో, 6న యలమంచిలి, 7న పెందూర్తి, 8న కాకినాడ గ్రామీణ, 9న పిఠాపురంలో , 10న రాజోల్, 11 పి. గన్నవరం, 12న రాజనగరం నియోజకవర్గంలో మొదటి విడత ప్రచారం చేస్తారని వివరించారు.

# ఫ్రెషర్ల హైరింగ్ కోసం టీసీఎస్ నేషనల్ టెస్ట్.. ఎప్పుడంటే..?!

**హైదరాబాద్ :**ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మాంద్యం ప్రభావంతో టెక్నాలజీ, ఐటీ, సాఫ్ట్ వేర్ సంస్థలు పొదుపు చర్యలు పాటిస్తూ, ఉద్యోగుల ఉద్వాసనకు పాల్పడుతుంటే.. దేశీయ ఐటీ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్).. ఫ్రెషర్ హైరింగ్ ప్రాసెస్ ప్రార ంభించింది. 2024లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ఇంజనీర్లకు ఐటీ, బిజినెస్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు కల్పించేందుకు జాతీయ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపింది. 2024-25 ఆర్థిక సంవత్సరం ద్వితీయార్థంలో ఐటీ రంగం గ్రోత్ ప్రార ంభం అవుతుందన్న అంచనాల మధ్య టీసీఎస్




ఫ్రెషర్ హైరింగ్ ప్రక్రియ చేపట్టడం గమనార్హం. అయితే, ఎంత మంది ఫ్రెష ర్లను నియమించుకుంటుందన్న సంగతి వెల్లడించలేదు.

2024 గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన విద్యార్థుల కోసం టీసీఎస్ నేషనల్ క్వాలిఫయర్ టెస్ట్ (ఎన్‌క్యూటీ) ప్రారంభించింది. నింజా, డిజిటల్ ఫ్రెషర్ హైరింగ్, టీసీఎస్ ఆప్టిట్యూడ్, కోడింగ్ టెస్టుల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఇంజనీర్లు, కంప్యూటర్ గ్రాడ్యుయేట్లకు పిలుపునిచ్చింది. ఏప్రిల్ 10 లోగా దరఖాస్తు చేసుకోవాలని, 26న పరీక్షలు నిర్వహిస్తామని తెలిపింది.

# కాంగ్రెస్‌ను మట్టికరిపిస్తాం : హెచ్‌డీ దేవెగౌడ




**కర్నాటక :**కర్నాటకలో మొత్తం 28 సీట్లను బీజేపీ, జేడీఎస్ కైవసం చేసుకుంటాయని మాజీ ప్రధాని, జేడీఎస్ అధ్యక్షుడు హెచ్‌డీ దేవెగౌడ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఓటమి లక్ష్యంగా తాము కలిసి పనిచేస్తామని అన్నారు. బీజేపీ, జేడీఎస్ సమన్వయ కమిటీ తొలి సారి భేటీ అయిందని, నేతలందరూ ఈ సమావేశానికి హాజరై కర్నాటక ప్రజలకు సానుకూల సంకేతాలు పంపారని దేవెగౌడ పేర్కొన్నారు.దేవెగౌడ తొలిసారిగా బీజేపీకి మద్దతు ఇస్తూ ఎన్డీయేలో చేరారని, ఈ పరిణామంతో కర్నాటక ముఖ్యంగా జేడీఎస్‌కు గట్టిపట్టున్న దక్షిణ కర్నాటకలో వారి ఓట్లు తమకు లాభిస్తాయని కేంద్ర మంత్రి, బీజేపీ నేత శోభా కరంద్లాజె విశ్వాసం వ్యక్తం చేశారు. కర్నాటకలో తాము మొత్తం 28 స్థానాలను గెలుచుకుని ప్రధాని నరేంద్ర మోదీని మరోసారి ప్రధాని పదవి చేపట్టేలా మెరుగైన ఫలితాలు రాబడతామని అన్నారు.కాగా బీజేపీ, జేడీఎస్ సమన్వయ కమిటీ సమావేశానికి మాజీ సీఎం బీఎస్ యడియూరప్ప, మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడ, హెచ్‌డీ కుమారస్వామి, ఆర్ అశోక, బీజేపీ రాష్ట్ర శాఖ చీఫ్ బీవై విజయేంద్ర సహా ఇరు పార్టీలకు చెందిన పలువురు కీలక నేతలు హాజరయ్యారు.

# భక్తులతో కిటకిటలాడిన మెదక్ చర్చి



**మెదక్ మున్సిపాలిటీ :** ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మెదక్ చర్చిలో శుక్రవారం గుడ్‌ఫ్రైడే సందర్భంగా వేలాది మంది భక్తులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఉదయం 11.30 గంటలకు శిలువను ఊరేగించిన అనంతరం మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రార్థనలు జరిగాయి. ప్రత్యేక ప్రార్థనల మధ్య భక్తులు గురువుల ఆశీర్వాదాలు పొందారు.శుభ శుక్రవారం ఏసుక్రీస్తు ప్రాణత్యాగం చేసిన రోజు. శిలువకు తనకు తానే లోక పాపములను పోగొట్టుటకు శిలువ ఎక్కాడు. ఆ దినమున పలికిన 7 ప్రవచనాలను భక్తులు ధ్యానం చేయడం ఈ రోజు ప్రత్యేకత. చర్చి ప్రేసీబేటరీ ఇన్‌చార్జి రెవరెండ్ శాంతయ్య దైవ సందేశం చేశారు.ఏసు శిలువ వేయబడిన తర్వాత తన చివరి ఏడు మాటల గురించి భక్తులకు వివరించారు. ఈ సందర్భంగా ఏసయ్య భక్తి గీతాలు ఆలపించారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా మెదక్ డయాసిస్ పరిధిలోని పలు జిల్లాల నుంచి క్రైస్తవులు భారీగా తరలిరావడంతో చర్చి ప్రాంతం కిటకిటలాడింది.

# అనంతపురం టీడీపీలో భగ్గుమన్న అసంతృప్తి.. పార్టీ కార్యాలయం ధ్వంసం.. ఫర్నిచర్ దహనం



**అమరావతి :** అనంతపురం టీడీపీలో అసంతృప్తి భగ్గుమంది. టికెట్ ఆశించి భంగపడ్డ అభ్యర్థి అనుచరులు టీడీపీ కార్యా యంలో బీభత్సం సృష్టించారు. కార్యాలయ ఫర్నిచర్‌ను ధ్వంసం , దహనం చేసి నిరసన తెలిపారు. టీడీపీ అధినేత చంద్రబా బుపా ర్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల అభ్యర్థుల తుది జాబితా శుక్రవారం ప్రకటించారు. అనంతపురం అభ్యర్థిగా దగ్గుబాటి వెంకటేశ్వరప్రసాద్ పేరును ప్రకటించారు.దీంతో ఈ స్థానం నుంచి టికెట్ ఆశించిన ప్రభాకర్ చౌదరి వర్గీయులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ అనంతపురం పట్టణంలో ఉన్న టీడీపీ కార్యాలయం తలుపులను బద్దలు కొట్టి లోనికి ప్రవేశించారు. ఫర్నిచర్‌ను , టీడీపీ జెండాను, చంద్రబాబు ఫ్లెక్సీలను బయటకు తీసుకువచ్చి దహనం చేశారు. చంద్రబాబు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ప్రభాకర్ చౌదరి మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు ఇలాంటి నిర్ణయం తీసుకుంటారని కలలో కూడా అనుకోలేదని పేర్కొన్నారు. పార్టీకోసం అహర్నిశలు పనిచేసిన నాయకులకు తగిని గుర్తింపు లేకుంటే పార్టీ మనుగడ కష్టమని ఆరోపించారు. తన భవిష్యత్ కార్యక్రమాన్ని శనివారం పార్టీనాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి తదుపరి నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు.

# వేతనాల కోసం కాంట్రాక్టు కార్మికుల ధర్నా




**పాల్వంచ :** ఐదు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ ప్రభుత్వ దవాఖానలోని వివిధ విభాగాల్లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు హాస్పిటల్ ఎదుట శుక్రవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యుడు బండి నాగేశ్వరరావు మాట్లాడుతూ..

ఐదు నెలలుగా జీతాలు రాకపోవడంతో కాంట్రాక్టు శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ప్రభుత్వం నెలనెలా జీతాలు చెల్లించకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడినప్పుడు కాంట్రాక్టు కార్మికులకు ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు ఇస్తామని చెప్పి ఇప్పుడు మాట తప్పిందన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి చొరవ తీసుకొని ప్రతి నెల వేతనాలు వచ్చేలా చూడా లన్నారు. ఏప్రిల్ ఒకటో తేదీన వేతనాలు ఇవ్వకపోతే సమ్మెకు దిగుతామని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆస్పత్రి అధికారులకు నోటీసు అందజేశారు.

## కీలక ఫీచర్‌పై యూట్యూబ్ కసరత్తు : జంప్ అహేడ్‌తో యూజర్లకు వెసులుబాటు



**న్యూఢిల్లీ :**యూట్యూబ్ తన ప్లాట్‌ఫాంపై యూజర్ ఎక్స్పీరియన్స్ మెరుగుపరిచేందుకు న్యూ ఫీచ ర్లను జోడిస్తోంది. ఇక వీడియోలో ముఖ్యా ంశా న్ని వీక్షించేందుకు చివరి వరకూ చూసే ఓపిక లేని వ్యూయర్స్ కోసం ఓ అద్భుతమైన ఫీచర్‌ను యూట్యూబ్ అందు బాటులోకి తీసు కురా నుంది. జంప్ అహేడ్ ఫీచర్ ప్రస్తుతం టెస్టింగ్ దశలో ఉండగా ఇది మిమ్మల్ని వీడియోలోని కీలక భాగంలోకి నేరుగా తీసుకువెళుతుంది.ఈ న్యూ ఏఐ ఆధారిత టూల్ ద్వారా పరమిత సమయంలో వీడియోలను వేగంగా వీక్షిం చాలనుకునే వ్యూయర్స్ కోసం ఈ లేటెస్ట్ ఫీచర్‌ను యూట్యూబ్ డెవలప్ చేస్తోంది. యూజర్ వీక్షణ అభిరుచులను మెషీన్ లెర్నింగ్ అల్గారిథమ్స్‌తో విశ్లేషించిన మీదట ఈ ఫీచర్ సదరు వీడియోల్లోని ముఖ్యమైన భాగంలోకి యూజర్‌ను నేరుగా తీసుకువెళు తుంది.యూజర్ సంబ ంధిత వీడియోపై డబుల్ క్లిక్ చేయగానే జంప్ అహేడ్ బటన్ కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేయ గానే డైరెక్ట్‌గా వీడియోలోని హైలైట్ పార్ట్ ప్లే అవుతుంది. ఇది యూజర్ సమయాన్ని ఆ దా చేయడంతో పాటు యూజర్ ఎక్స్‌పీరియన్స్‌ను మెరుగు పరుస్తుంది. సుదీర్ఘ వీడియోలు, డా క్యు మెంటరీల్లో కీలక సమాచారం వీక్షించాలనుకునేవారికి ఈ ఫీచర్ వెసులుబాటు కలిగిస్తుంది.

## సీటు కోసం అదనంగా చెల్లిస్తున్నాం




**ముంబై :** విమాన టికెట్లు కొనేటప్పుడు సీట్ల కోసం అదనంగా చెల్లిస్తున్నామని ఓ సర్వేలో పాల్గొన్న 44 శాతానికిపైగా ప్రయాణికులు పేర్కొన్నారు. సీటు కేటాయింపు ఫీజుగా రూ.200ల నుంచి రూ.2,000 వరకు ఇస్తు న్నామని చాలామంది తెలిపారు. ఇది సదరు టికెట్ ధరలో 5 నుంచి 40 శాతం వరకు ఉందని ఈ సర్వేను చేపట్టిన లోకల్‌సర్కిల్స్ సంస్థ పేర్కొన్నది. అయితే కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ, కన్స్యూమర్ రెగ్యులేటర్ సీసీపీఏ గత ఏడాది ఎయిర్‌లైన్స్‌తో దీనికి సంబంధించి సమావేశం జరిపిన నేపథ్యంలో తాజా సర్వే ప్రాధాన్యతను సంతరి ంచుకుంటున్నది.కాగా, దేశవ్యాప్తంగా 339 జిల్లాల్లోని 41వేల మంది ఈ సర్వేలో తమ అభి ప్రాయాలను పంచుకున్నారు. విమానాల్లో కుటుంబంతో ప్రయాణించాలన్నా, పిల్లలతో వెళ్లాల న్నా చాలామంది సమస్యల్ని ఎదుర్కోవాల్సి వస్తుండటంపై ఈ సర్వే దృష్టి పెట్టింది. ఈ క్రమం లోనే కుటుంబ సభ్యులంతా కలిసి ఒకేచోట ప్రయాణించాలంటే టికెట్ ధరపై అదనంగా చెల్లించుకోవాల్సి వస్తుందని తేలింది. ఇక మధ్య వరుసలోని సీట్లకు తప్ప మిగతా సీట్ల కోసం, ముఖ్యంగా విండో సీట్ల కోసం ఎక్కువగా చెల్లించాల్సి వస్తున్నదని ప్రయాణికులు అంటున్నారు.

## ఈ ఆదివారం పనిచేయనున్న బ్యాంకులు..: ఆర్బీఐ




**న్యూఢిల్లీ :** ఈ ఆదివారం దేశవ్యాప్తంగా అన్ని బ్యాంకులు తెరుచుకునే ఉంటాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023-24) చివరి రోజు కావడంతో ప్రభుత్వ లావాదేవీలకు, ఇతరత్రా చెల్లింపులకు, ట్యాక్స్ పేయర్స్‌కు ఆటంకం లేకుండా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీ ఐ) ఈ మేరకు 33బ్యాంకులకు ఉత్తర్వులు జారీ చేసింది.దీంతో ఎస్బీఐసహా 12 ప్రభుత్వ రంగ బ్యాంకులు, హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐసహా 20 ప్రైవేట్ రంగ బ్యాంకులు, విదేశీ బ్యాంకైన డీబీఎస్ బ్యాంక్ ఇండియా ఆదివారం (మార్చి 31) అయినప్పటికీ సాధారణంగానే పనిచేయనున్నాయి. నెఫ్ట్, ఆర్టీజీఎస్‌తోపాటు చెక్ క్లియరెన్సులు తదితర సేవలు యథాతథంగా సాగుతాయి.

## జట్టుకట్టిన అంబానీ-అదానీలు



**న్యూఢిల్లీ :** దేశీయ ప్రముఖ వ్యాపారవేత్తలు ముకేశ్ అంబానీ, గౌతమ్ అదానీలు తొలి సారిగా ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. గౌతమ్ అదానీకి చెందిన మధ్యప్రదేశ్ పవర్ ప్రాజెక్టులో 26 శాతం వాటాను ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ కొనుగోలు చేసింది. అదానీ పవర్ లిమిటెడ్‌నకు చెందిన మహాన్ ఎనర్జీ లిమిటెడ్‌లో రూ.10 ముఖ విలువ కలిగిన 5 కోట్ల ఈక్విటీ షేర్లను రిలయన్స్ హస్తగతం చేసుకున్నది. 500 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఈ విద్యుత్ యూనిట్‌ను అదానీ పవర్ లిమిటెడ్ నిర్వహిస్తున్నది.20 ఏళ్లకు రిలయన్స్‌తో ఒప్పందం కుదిరినట్లు అదానీ గ్రూపు స్టాక్ ఎక్స్చేంజ్‌లకు సమాచారం ఇచ్చాయి. 2,800 మెగావాట్ల విద్యుత్ సామర్థ్యం కలిగిన పవర్ ప్లాంట్లో 600 మెగావాట్ల సామర్థ్యం కలిగిన యూనిట్‌ను క్యాప్టివ్ యూనిట్ కోసం కేటాయించినట్లు తెలిపింది. సాధారణంగా క్యాప్టివ్ జనరేటింగ్ ప్లాంట్ నుంచి సొంత అవసరాలకు విద్యుత్‌ను వినియోగించాలంటే ఆ కంపెనీలో 26 శాతం వాటా ఉండాలనే నిబంధన ఉన్నది. ఈ విద్యుత్‌ను దేనికోసం వినియోగిస్తున్న విషయాన్ని మాత్రం రిలయన్స్ వెల్లడించలేదు. మరోవైపు చమురు, గ్యాస్, రిటైల్, టెలికం రంగంలో ముకేశ్ అంబానీ వ్యాపారాలు నిర్వహిస్తుండగాగౌతమ్ అదానీ రేవులు, విమానాశ్రయాలు, బొగ్గు, గనులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం వీరిద్దరూ క్లీన్ ఎనర్జీ వ్యాపార రంగంలోకి అడుగుపెట్టబోతున్నట్లు ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే.

## నెమ్మదించిన కీలక రంగాలు కీలక రంగాల్లో మళ్లీ నిస్తేజం నెలకొన్నది



**న్యూఢిల్లీ :** కీలక రంగాల్లో మళ్లీ నిస్తేజం నెలకొన్నది. ఎరువుల రంగంలో నెలకొన్న నిస్తేజం కారణంగా ఫిబ్రవరి నెలలో కీలక రంగాల్లో వృద్ధి 6.7 శాతానికి పరిమిత మైన ట్లు కేంద్ర గణాంకాల శాఖ తాజాగా వెల్లడించింది. జన వరి నెలలో నమోదైన 4.1 శాతం కంటే భారీగా పెరిగి నప్పటికీ, క్రితం ఏడాది ఇదే నెలలో నమోదైన 7.4 శాతంతో పోలిస్తే స్వల్పంగా తగ్గింది. ఎరువులతోపాటు రిఫైనరీ ఉత్పత్తులు, స్టీల్, విద్యుత్ రంగాలు నిరాశాజనక పనితీరు కనబరిచాం ఐ.అయినప్పటికీ, బొగ్గు 11.6 శాతం పెరగగా, క్రూడాయిల్ 7.9 శాతం, సహజ వాయువు 11.3 శాతం, సిమెంట్ 10.2 శాతం చొప్పున వృద్ధిని కనబరిచాయి. మరోవైపు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి ఫిబ్రవరి మధ్యకాలంలో కీలక రంగాల్లో వృద్ధి 8.2 శాతం నుంచి 7.7 శాతానికి పరిమితమైంది. దేశీయ పారిశ్రామిక ప్రగతిలో కీలక రంగాల వాటా 40 శాతంగా ఉన్నది. ఈ సందర్భంగా ఇక్రా ప్రధాన ఆర్థికవేత్త అదితి నాయర్ మాట్లాడుతూ..ఫిబ్రవరి నెలలో కీలక రంగాలు మూడు నెలల గరిష్ఠ స్థాయికి చేరుకున్నాయని, ఎనిమిది రంగాల్లో మూడు రెండంకెల వృద్ధిని సాధించడం వల్ల ఇది సాధ్యమైందన్నారు.

# డీఓటీ అడ్వైజరీ.. టెలికంశాఖ పేరిట ఫేక్ కాల్స్.. అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక



**న్యూఢిల్లీ :**రోజురోజుకు ఆన్ లైన్ మోసాలు పెరిగిపోతున్నాయి. సైబర్ మోసగాళ్లు మొబైల్ ఫోన్ల యూజర్లకు ఫోన్ చేసి..చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్న కారణంతో మొబైల్ నంబర్ డిస్ కనెక్ట్ చేస్తామని బెదిరిస్తున్నారు. దీనిపై కేంద్ర టెలికం శాఖ (డీవోటీ) మొబైల్ ఫోన్ యూజర్లకు అడ్వైజరీ జారీ చేస్తూ ఇవన్నీ ఫేక్ కాల్స్ అని స్పష్టం చేసింది. అటువంటి ఫోన్ కాల్స్ రాగానే రిపోర్ట్ చేయాలని సూచించింది. విదేశీ మొబైల్ ఫోన్ నంబర్ల నుంచి వాట్సాప్ కాల్ చేసి మొబైల్ యూజర్లను తాము ప్రభుత్వాధికారులం అని నమ్మిస్తున్నారని శుక్రవారం జారీ చేసిన అడ్వైజరీలో తెలిపింది.ఇటువంటి కాల్స్ చేసిన సైబర్ మోసగాళ్లు.. యూజర్ల వ్యక్తిగత సమాచారం తస్కరించి ఆన్ లైన్ మోసాలకు పాల్పడుతుంటారని టెలికం శాఖ హెచ్చరించింది. టెలికం శాఖ తరపున ఫోన్ చేయడానికి తాము ఎవరికీ బాధ్యతలు అప్పగించలేదని స్పష్టం చేసింది. ఇటువంటి ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని,

ఎటువంటి సమాచారం షేర్ చేసుకోవద్దని డీవోటీ వివరించింది.మొబైల్ ఫోన్ యూజర్లు తమకు వచ్చిన మోసపూరిత ఫోన్ కాల్స్ విషయమై వెంటనే సంచార్ సాథీ పోర్టల్ ఫిర్యాదు చేయాలని డీవోటీ పేర్కొంది. ఇదే వెబ్ సైట్ లో ' నో యువర్ మొబైల్ కనెక్షన్' అనే ఆప్షన్ క్లిక్ చేసి యూజర్లు తమ ఫోన్ కనెక్షన్ల వివరాలు తెలుసుకోవచ్చునని స్పష్టం చేసింది. ఇప్పటికే సైబర్ మోసాల భారీన పడితే 1930 హెల్ప్ లైన్ నంబర్ కి ఫోన్ చేయాలని, %ఖఖ.ఎఎవతీ- ఎతీఙఎవ.స్త్రశీజ.ఙఅ% వెబ్ సైట్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించింది.

# అధికారంలో ఉన్నప్పుడు ఆత్మగౌరవం దెబ్బతినలేదా?.. బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ ఫైర్

**హైదరాబాద్ :**బీఆర్ఎస్ పార్టీకి సీనియర్లు రాజీనామా చేసి వెళ్లడం పట్ల దా సోజు శ్రవణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బెల్లం దగ్గరకు ఈగలు పోయినట్టుగా.. నీళ్లు వస్తే కప్పలు చేరినట్టుగా ఇవాళ అధికారంలోకి రావడంతో పెద్దఎత్తున కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తున్నారని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీని వదిలేసి కాంగ్రెస్ మత్తడిలోకి దూకుతున్నారని చెప్పారు. పార్టీని వీడుతున్న సమయంలో వాళ్లందరూ ఆత్మగౌరవం గురించి మాట్లాడటం బాధగా ఉందని అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శుక్రవారం నాడు కే కేశవరావు కుమా రుడు విప్లవ్ కుమార్‌తో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు.అధికారంలో ఉన్నన్ని రోజులు వీళ్లెవరికీ ఆత్మగౌరవం గుర్తు రాలేదని దాసోజు శ్రవణ్ మండిపడ్డారు. అధికారం పోయిన మూణ్నెళ్లలోనే చాలామంది నేతలు ఆగమాగమవుతూ సాకులు చెబుతూ పార్టీని వీడుతున్నారని అన్నారు. ఆత్మగౌరవం దెబ్బతిన్నదని.. అపాయింట్‌మెంట్లు ఇవ్వడం లేదంటూ బీఆర్ఎస్ పార్టీపై దాడి చేసేందుకు దుర్మా ర్గపు ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బుగ్గ కార్లలో తిరిగి.. పదేండ్లు అధికారంతో వచ్చిన హోదా, డబ్బు, అధికారాన్ని అన్ని రకాలుగా వాడుకుని దాటవేత ధోరణికి పాల్పడుతున్నారని విమర్శించారు.అధికారంలో ఉన్నప్పుడు ఒక్కసారి కూడా ఆత్మగౌరవం అంశాన్ని లేవనెత్తని మీరు.. అధికారం పోగానే ఆత్మగౌరవం అనే ప్రశ్న పట్టుకురావడం ఎంతవరకు సమంజసమని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేం దర్‌ను దాసోజు శ్రవణ్ ప్రశ్నించారు. ఇది వాళ్ల అవకాశవాద రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు. దివాంచీ బార్ దగ్గర బీడీలు అమ్ముకునేటోడు అని దానం నాగేందర్‌ను టీపీ




సీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అంతకంటే ఆత్మగౌరవాన్ని కించపరిచే కామెంట్ ఏదైనా ఉంటుందా? అని ప్రశ్నించారు. బీడీలు అమ్ముకునేందుకు కూడా పనికిరాడు అంటూ అవమానించి.. ఆత్మన్యూనత భావంలోకి నెట్టివేసిన రేవంత్ రెడ్డి పంచన చేరే ప్రయత్నం చేసేటప్పుడు ఆత్మగౌరవం గుర్తురావడం లేదా? అని ప్రశ్నించారు.' ఒక్కనాడు కూడా కేటీఆర్ నిన్ను బీడీలు అమ్ము కునేటోడు అని అనలేదే.. కేటీఆర్ ఎప్పుడూ నీ భూకబ్జాల గురించి మాట్లాడలేదే.. కేటీఆర్ ఒక్కనాడు కూడా ఏరకంగా అగౌరవపరచినట్టు కనబడలేదే.. కేసీఆర్ అయితే కన్నకొడుకు లెక్క చూసుకున్నడు.. అందుకే కేసీఆర్ నాకు దేవుడు లాంటి వాడు అని నువ్వే అంటుంటవ్.. చుట్టూ ఉన్నవాళ్ల కోసం దేవు డిని వదిలేస్తావా? దేవుడి కోసం దేవుడి దగ్గర ఉంటావా?' అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్‌లోకి వచ్చారు.. బీఆర్ఎస్ కష్టకాలంలో ఉన్నప్పుడు కాంగ్రెస్‌లోకి వెళ్తున్నారు.. ఇంతకంటే నీచమైన అవకాశవాద రాజకీయం ఇంకోటి ఏదైనా ఉంటుందా? అని ప్రశ్నించారు. కన్నతండ్రిలా వ్యవహరించిన కేసీఆర్‌కు వెన్నుపోటు పొడిచి పార్టీ వీడటం ఎంతవరకు న్యాయమో నాగేందర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దానం నాగేందర్ వైఎస్సార్ కూడా కాళ్లు మొక్కలేదు.. కానీ అనేకసార్లు కేసీఆర్ కాళ్లు మొక్కిండు.. మరి నిజంగానే కేసీఆర్ అవమాన పరిచేలా వ్యవ హరించి ఉంటే.. ఆయన కాళ్లు మొక్కేవాడా? అని ప్రశ్ని ంచారు.దానం నాగేందర్‌తో పాటు కే కేశవరావు, కడియం శ్రీహరిపైనా దాసోజు శ్రవణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అన్ని పదవులు అనుభవించి.. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు వదిలివెళ్లడం ఏం టని ప్రశ్నించారు. ఏ మాత్రం ఇంగితం ఉన్నా బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పదవులకు రాజీనామా చేసి వెళ్లాలని డిమాండ్ చేశారు. మీకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఎంపీగా పోటీ చేసేందుకు సిద్ధమైన దానం నాగేందర్‌పై కూడా దాసోజు శ్రవణ్ మండిపడ్డారు. అసలు ఆయనకు ఎవ రు సలహాలు ఇస్తున్నారో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. ఒక దాంట్లో ఓడిపోయినా.. మరొకటి ఉంటుందని ఆయన భావిస్తున్నట్లు ఉన్నారని అన్నారు. ఒక పార్టీ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికై దానికి రాజీనామా చేయకుండా.. మరో పార్టీ నుంచి పార్లమెంట్ స్థానానికి పోటీ చేస్తే ఆటోమేటిగ్గా అనర్హత వేటు పడుతుందని తెలియజేశారు. ఒకేసారి రెండు పడవల మీద ప్రయాణం చేయాలని అనుకుంటున్నారు.. కానీ రెండింట్లోనూ మునక తప్పదని ఆయన విమర్శించారు. ఖైరతాబాద్ ప్రజలు, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు కర్రుకాల్చి వాతపెట్టడం ఖాయమని జోస్యం చెప్పారు.

# నా కోసం ఒక మంత్రి పదవి రిజర్వ్ చేసి పెట్టారట

## : ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**హైదరాబాద్ :** ఇవాళ సోషల్ మీడియా ఫ్రీగా ఉంది కాబట్టి ఇష్టమొచ్చినట్లు పుకార్లు సృష్టిస్తున్నారు.. వాళ్లు పార్టీ మారుతున్నారు.. వీళ్లు పార్టీ మారుతున్నారు అని రూమర్స్ వ్యాప్తి చేస్తున్నారు అని మహేశ్వరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ధ్వజమెత్తారు. మా జిల్లాలో నా కోసం ఒక మంత్రి పదవికి రిజర్వ్ చేసి పెట్టారట. నా కుమారుడు కార్తీక్ రెడ్డి చెప్పిన మాదిరిగా చివరి శ్వాస వరకు కేసీఆర్ వెంటే ఉంటామని స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశంలో సబిత పాల్గొని ప్రసంగించారు.తోటి ఎమ్మెల్యేలు చేవెళ్ల చెల్లెమ్మ అన్నప్పుడల్లా నా మనసు పులకరించిపోతోంది. చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించి కేసీఆర్‌కు కానుకగా ఇద్దాం. గత 20 ఏండ్ల నుంచి మిమ్మల్ని చూస్తున్నాను. ప్రతిపక్షంలో ఉండి ఎలా పోరాటం చేయాలో మీకు అందరికీ తెలుసు. ప్రజల కోసం పని చేయాలి. ఈ ఎన్నికల్లో మన పార్లమెంట్ ఏరియాలో ఏమన్న ఇబ్బం ది ఉంటే చెప్పండి.. పరుగెత్తుకువస్తాం. కేసులకు భయపడేది లేదు. మొన్న అసెంబ్లీ ఎన్నికల్లో చిన్న తట్టు తాకింది.. దాంతో వెనక్కి వెళ్లాల్సిన అసవరం లేదు. గట్టిగా పని చేసి కాసానిని గెలి పించి, కేసీఆర్ రుణం తీర్చుకుందాం. విశ్వేశ్వర్ రెడ్డి, రంజిత్ రెడ్డి ఎవరో మనకు తెలి యక పోయినా కేసీఆర్ పంపించారు.. మనం గెలిపించాం. అంతో ఇంతో కాసాని మనతో మమేకమై పని చేస్తూ వస్తున్నారు. ఈ రోజు బడుగుల గొంతుక పార్లమెంట్‌లో వినిపించాలంటే ఆయనను



గెలిపించాలి. కార్యకర్తల శక్తి ఏంటో ఇప్పుడు చూపించాలి. కేసీఆర్ అంటే ఏంటి..? కేసీఆర్ సైన్యం ఏంటో చూపించాలి. మాకు వచ్చిన మెజార్టీ కంటే కాసానికి డబుల్ మెజార్టీ రా వాలి. ఇవాళ పార్టీ మారుతున్న వారంతా మానవత్వం లేని వారు అని సబిత ఆగ్రహం వ్యక్తం చేశారు.

# లైంగిక సంబంధం కోసం బలవంతం చేస్తున్నాడని.. బాయ్‌ఫ్రెండ్‌ను చంపిన బాలిక

**రాయ్‌పూర్:** లైంగిక సంబంధం కోసం బలవంతం చేస్తుండటంతో బాయ్‌ఫ్రెండ్‌ను బాలిక చంపింది. స్నేహితురాలితో కలిసి గొంతుకు తాడు బిగించి హత్య చేసింది. దర్యాప్తులో ఈ విషం తెలుసుకున్న పోలీసులు షాక్ అయ్యారు. ఇద్దరు మైనర్ బాలికలను అరెస్ట్ చేశారు. ఛత్తీస్‌గఢ్‌లోని బలరాంపూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. పుట్సురా గ్రామానికి చెందిన 18 ఏళ్ల వీరేంద్ర యాదవ్, తన సోదరి పునితా యాదవ్‌తో కలిసి బలరాంపూర్‌లో నివసిస్తున్నాడు.కాగా, వీరేంద్ర తీవ్రంగా గాయపడినట్లు స్నేహితురాళ్ల ద్వారా పునీతాకు తెలిసింది. రూమ్‌లో అచేతనంగా పడి ఉన్న సోదరుడ్ని ఆసుపత్రికి తరలించగా అతడు అప్పటికే మరణించినట్లు డాక్టర్లు నిర్ధారించారు.దీంతో సోదరుడు వీరేంద్ర మృతిపై సోదరి పునీతా పోలీసులకు ఫిర్యాదు చేసింది.మరోవైపు ఈ సంఘటనపై పోలీసులు దర్యాప్తు చేశారు. పునీతా స్నేహితురాళ్లైన ఇద్దరు మైనర్ బాలికలను అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. వారిద్దరిలో ఒక బాలిక, వీరేంద్ర మధ్య ప్రేమ వ్యవహారం ఉందని తెలుసుకున్నారు. అయితే లైంగిక సంబంధం కోసం వీరేంద్ర బలవంతం చేస్తుండటంతో స్నేహితురాలితో కలిసి గొంతుకు తాడు బిగించి చంపినట్లు పోలీసులకు ఆ బాలిక చెప్పింది.



# ముంబై ఇండియన్స్‌లో సమ్‌థింగ్ ఈజ్ ఫిషి..

## కెప్టెన్సీ మార్పుతో రెండు గ్రూపులుగా జట్టు?



**ముంబై:** ముంబై ఇండియన్స్‌లో కెప్టెన్సీ మార్పు జట్టును రెండు గ్రూపులుగా విభజించిందా..? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. తమ జట్టుకు ఐదు ట్రోఫీలు అందించిన మేటి సారథి రోహిత్‌శర్మను ఈ సీజన్‌కు ముందు తప్పించి గుజరాత్ టైటాన్స్ నుంచి అరువు తెచ్చుకున్న హార్దిక్‌ను కెప్టెన్‌గా నియమించడంపై అభిమానులు రెండు నెలల నుంచే అసహనంగా ఉండగా తాజాగా అది ముంబై డ్రెస్సింగ్ రూమ్‌కూ పాకిందని సమాచారం. హార్దిక్‌ను ముంబై కెప్టెన్‌గా ఊహించుకోవడానికి ఇష్టపడని ఆ జట్టు అభిమానులు.. ఎంఐ ఆడుతున్న మ్యాచ్‌లలో బహిరంగంగానే అతడిని హేళన చేస్తూ ఆగ్రహజ్వాలలు వెళ్లగక్కుతున్నారు. దీనికి కొనసాగింపుగా ముంబై డ్రెస్సింగ్ రూమ్‌లో 'టీమ్ రోహిత్' వర్సెస్ 'టీమ్ హార్దిక్'గా ఆటగాళ్లు విడిపోయినట్టు పుకార్లు షికార్లు చేస్తున్నాయి.హార్దిక్ నిర్ణయాలపై గుర్రు..మైదానంలో హార్దిక్ తీసుకుంటున్న నిర్ణయాలు వివాదాస్పదమవుతున్నాయి. స్టార్ పేసర్ బుమ్రాను పక్కనబెట్టి 3 లేదా 4వ ఓవర్లో (గత రెండు మ్యాచ్‌లలో ఇలాగే) బౌలింగ్‌కు దించడం..

సన్‌రైజర్స్‌తో మ్యాచ్‌లో అస్సలు అనుభవమే లేని సౌతాఫ్రికా పేసర్ క్వెనా మపాకాకు ఓపెనింగ్ ఓవర్ ఇవ్వడం, హైదరాబాద్ బ్యాటర్లు ఎడాపెడా పరుగులు రాబడుతున్నా కొయెట్జీతో వరుస ఓవర్లు వేయించడం వంటి నిర్ణయాలపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనికి తోడు ఎంఐ సారథి మైదానంలో వ్యవహరిస్తున్న తీరు కూడా చర్చనీయాంశమవుతోంది. రోహిత్‌ను బౌండరీ లైన్ వద్దకు ఫీల్డింగ్‌కు పంపడాన్ని ముంబై అభిమానులైతే అస్సలు జీర్ణించుకోవడం లేదు.రెండు వర్గాలు..హార్దిక్ సారథ్యంపై ఇది వరకే బుమ్రా, సూర్యకుమార్‌యాదవ్ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్ ద్వారా తమ అసంతృప్తి వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. డ్రెస్సింగ్ రూమ్‌లోనూ బుమ్రా, తిలక్ వర్మ, ఆకాశ్ మధ్వాల్ వంటి పాత ముంబై ప్లేయర్లు ఒక వర్గంగా ఉండగా రోహిత్‌కు విధేయుడిగా ఉన్న ఇషాన్ కిషన్ ఇప్పుడు పాండ్యా గ్రూప్‌లో చేరినట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. అంబానీల అండ సంపూర్ణంగా ఉన్న హార్దిక్.. తన సొంత జట్టును నిర్మించుకునేందుకు గత సీజన్‌లో ఆడిన కీలక ప్లేయర్లను వదిలేసినట్టూ వార్తలు వస్తున్నాయి.రోహిత్ నారాజ్..కెప్టెన్సీ మార్పుపై ముంబై మాజీ సారథి రోహిత్ శర్మ ఇంతవరకూ బహిరంగంగా స్పందించకపోయినా అతడు అసంతృప్తిగానే ఉన్నట్టు కొంతకాలంగా వినిపిస్తోంది. హిట్‌మ్యాన్ ముంబై క్యాంప్‌లో చేరగానే హార్దిక్ వెళ్లి.. హగ్ చేసుకున్న ఫొటోలను ముంబై షేర్ చేసి 'అంతా బాగానే ఉంది' అన్నట్టు కవర్ చేయాలని చూసినా ఇదంతా 'ఉత్త కథే' అని ఇద్దరి మధ్య టీవీలలో సంభాషణలను చూస్తున్న వారికి అర్థమవక మానదు.

ఇది ఇలాగే కొనసాగితే ముంబైకి మరో సీజన్‌లోనూ నిరాశ తప్పదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మరి నానాటికీ ముదురుతున్న రోహిత్-హార్దిక్ వివాదాన్ని అంబానీలు ఎంత త్వరగా పరిష్కరిస్తానేది ఆసక్తికరంగా మారింది.

# పరాగ్ పరాక్రమం వారం రోజుల క్రితం మొదలైన ఐపీఎల్



**జైపూర్:** ఏడాది కాలంగా దేశవాళీలో పరుగుల వరద పారిస్తున్న అస్సాం కుర్రాడు రియాన్ పరాగ్ మెరుపులకు తోడు బౌలర్ల సమిష్టి ప్రదర్శనతో ఐపీఎల్ -17 సీజన్‌లో రాజస్థాన్ రెండో విజయాన్ని సొంతం చేసుకుంది. జైపూర్‌లోని సవాయ్ మాన్‌సింగ్ స్టేడియం వేదికగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో గురువారం జరిగిన మ్యాచ్‌ను 12 పరుగుల తేడాతో గెలుచుకుంది. రాజస్థాన్ టాపార్డర్ విఫలమైనా పరాగ్ (45 బంతుల్లో 84 నాటౌట్, 7 ఫోర్లు, 6 సిక్సర్లు) రాణించడంతో నిర్ణీత 20 ఓవర్లలో ఆ జట్టు 5 వికెట్ల నష్టానికి 185 పరుగుల భారీ స్కోరు చేసింది. ఛేదనలో ఢిల్లీ.. 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 173 పరుగులకే పరిమితమైంది. డేవిడ్ వార్నర్ (34 బంతుల్లో 49, 5 ఫోర్లు, 3 సిక్సర్లు) ఫర్వాలేదనిపించగా ట్రిస్టన స్టబ్స్ (23 బంతుల్లో 44 నాటౌట్, 2 ఫోర్లు,3 సిక్సర్లు) ఆఖర్లో పోరాడాడు. మిగిలిన బ్యాటర్లు చేతులెత్తేశారు. పరాగ్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.టాపార్డర్ తుస్..తొలుత రాజస్థాన్‌కు మరోసారి ఆశించిన ఆరంభం దక్కలేదు. గత సీజన్ నుంచి వైఫల్యాల బాట పట్టిన జోస్ బట్లర్(11) ,యశస్వీ జైస్వాల్ (5),కెప్టెన్ శాంసన్ (15).. రాజస్థాన్ 57/3 స్కోరుకు పరిమితమైంది.పరాగ్ ఒక్కడే..నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన పరాగ్ ఆరంభంలో నెమ్మదిగానే ఆడాడు. తొలి 26 బంతుల్లో అతడు చేసినవి 26 పరుగులే. కానీ బ్యాటింగ్‌లో ప్రమోషన్ పొంది ఐదో స్థానంలో వచ్చిన స్టార్ స్పిన్నర్ అశ్విన్ (19 బంతుల్లో 29, 3 సిక్సర్లు) ఉన్నంతసేపు స్కోరుబోర్డును పరుగులు పెట్టించాడు. అశ్విన్ పరాగ్‌ల ద్వయం 37 బంతుల్లోనే 54 పరుగులు జతచేసింది. అశ్విన్ ఔట్ అయ్యాక పరాగ్ గేర్ మార్చాడు. ఖలీల్ అహ్మద్ వేసిన 15వ ఓవర్లో 6, 4, 4తో బాదుడుకు శ్రీకారం చుట్టాడు. ధ్రువ్ జురెల్ కూడా ఓ చేయి వేయడంతో రాజస్థాన్ స్కోరు వేగం పుంజుకుంది.జురెల్‌తో ఐదో వికెట్‌కు పరాగ్ 23 బంతుల్లోనే 52 రన్స్ జోడించాడు. ముకేశ్ వేసిన 16 ఓవర్ ఆఖరిబంతికి సిక్సర్ బాదిన పరాగ్.. 34 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తిచేసుకున్నాడు. నోకియా వేసిన ఆఖరి ఓవర్లో పరాగ్.. 4, 4, 6, 4, 6, 1 తో విధ్వంసం సృష్టించడంతో రాజస్తాన్ భారీ స్కోరు చేసింది. మొదటి 10 ఓవర్లలో 57 పరుగులే చేసిన ఆ జట్టు ఆఖరి 60 బంతుల్లో 128 రన్స్ రాబట్టింది. ఇందులో పరాగ్‌వే 72 కావడం విశేషం. ఆరంభంలో 26 బంతుల్లో 26 రన్స్ చేసిన అతడు.. చివరి 19 బంతుల్లో 58 పరుగులు దండుకున్నాడు. ఐపీఎల్‌లో అతడికి ఇదే అత్యుత్తమ స్కోరు.ఢిల్లీ పోరాడినా..ఛేదనను ఢిల్లీ దూకుడుగానే ఆరంభించింది. నండ్రె బర్గర్ వేసిన రెండో ఓవర్లోనే మిచెల్ మార్ష్ మూడు ఫోర్లు బాదాడు. కానీ బర్గర్ ఢిల్లీకి ఒకే ఓవర్లో రెండు షాకులిచ్చాడు. మార్ష్‌తో పాటు భుయ్‌ను వెనక్కిపంపాడు. నాలుగో స్థానంలో వచ్చిన కెప్టెన్ పంత్ (26 బంతుల్లో 28, 2 ఫోర్లు, 1 సిక్స్)తో కలిసి మూడో వికెట్‌కు 67 పరుగులు జతచేసి ఢిల్లీని పోటీలోకి తెచ్చాడు. బౌల్ట్, బర్గర్ బౌలింగ్‌లలో వార్నర్ భారీ షాట్లతో అలరించాడు. కానీ అవేశ్ ఖాన్ ఈ జోడీని విడదీశాడు. అతడు వేసిన 12వ ఓవర్లో వార్నర్.. సందీప్ శర్మకు చిక్కాడు. పంత్‌తో పాటు అభిషెక్ పొరెల్ (9)లను చాహల్ పెవిలియన్‌కు పంపాడు. ఆఖర్లో ట్రిస్టన్ స్టబ్స్.. అశ్విన్ బౌలింగ్‌లో రెండు సిక్సర్లు బాదగా సందీప్ వేసిన 19వ ఓవర్లో 6,4తో ఢిల్లీలో ఆశలు రేపాడు. ఆఖరి ఓవర్లో 17 పరుగులు అవసరం ఉండగా అవేశ్ ఖాన్ వేసిన ఆ ఓవర్లో 4 పరుగులు మాత్రమే ఇచ్చాడు.

# 2023-24 భళా.. ఈ ఆర్థిక సంవత్సరం దుమ్మురేపిన దేశీయ స్టాక్ మార్కెట్లు

**ముంబై :** దేశీయ స్టాక్ మార్కెట్లు ఈ ఆర్థిక సంవత్సరం (2023-24) దుమ్మురేపాయి. బుల్‌రన్‌తో సూచీలు సరికొత్త శిఖరాలను అధిరోహించగా, మదుపరుల సంపద లక్షల కోట్ల రూపాయల్లో ఎగబాకింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ట్రేడింగ్‌కు చివరిరోజైన గురువారం కూడా మార్కెట్లు పరుగులు పెట్టాయి. దీంతో ఘనంగా వీడ్కోలు పలికినట్టైంది. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 655.04 పాయింట్లు లేదా 0.90 శాతం పెరిగి 73,651.35 వద్ద నిలిచింది. ఒకానొక దశలో 1,194 పాయింట్లు పెరగడం విశేషం. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ కూడా 203.25 పాయింట్లు లేదా 0.92 శాతం ఎగిసి 22,326.90 వద్ద స్థిరపడింది. ఈ వారం మొత్తంగా సెన్సెక్స్ 819.41 పాయింట్లు లేదా 1.12 శాతం, నిఫ్టీ 230.15 పాయింట్లు లేదా 1.04 శాతం అందిపుచ్చుకున్నాయి.

కొనుగోళ్ల ఉత్సాహంమదుపరులలో కొనుగోళ్ల ఉత్సాహం తొణికిసలాడింది. పవర్, క్యాపిటల్ గూడ్స్, యుటిలిటీస్, ఆటో, హెల్త్‌కేర్, ఇండస్ట్రియల్స్, కమాడిటీస్, టెలీకమ్యూనికేషన్స్, మెటల్ షేర్లు ఆకట్టుకోవడంతో వరుసగా రెండోరోజూ సూచీలు లాభాల్లోనే ముగిశాయి. గ్లోబల్ స్టాక్ మార్కెట్లలో బుల్లిష్ ట్రెండ్ కూడా కలిసొచ్చినట్టు మార్కెట్ నిపుణులు ట్రేడింగ్ సరళిని విశ్లేషిస్తున్నారు. ఇక సెన్సెక్స్ షేర్లలో బజాజ్ ఫిన్‌సర్వ్ దాదాపు 4 శాతం లాభపడింది. నెస్లే, ఎస్బీఐ, పవర్‌గ్రిడ్, టాటా స్టీల్, ఎల్‌అండ్‌టీ, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లూ పుంజుకున్నాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ సూచీ 0.62 శాతం, స్మాల్‌క్యాప్ సూచీ 0.33 శాతం ఎగిశాయి. ఆసియా మార్కెట్లలో చైనా, హాంకాంగ్ లాభాల్లో ఉంటే, జపాన్, దక్షిణ కొరియా



నష్టపోయాయి.రూ.386 లక్షల కోట్లకు..బీఎస్ఈ సంస్థల్లో పెట్టుబడులు పెట్టిన మదుపరుల సంపద ఈ ఆర్థిక సంవత్సరం రూ.1,28,77,203.77 కోట్లు ఎగిసి రూ.3,86,97,099.77 కోట్లను చేరింది. గత ఆర్థిక సంవత్సరం (2022-23) రూ. 5,86,605.38 కోట్లే పెరిగింది. గత ఏడాది మార్చి 31న బీఎస్ఈ నమోదిత సంస్థల మార్కెట్ విలువ రూ.2,58,19,896 కోట్లుగానే ఉన్నది. 2022-23లో సెన్సెక్స్ కేవలం 423.01 పాయింట్లు లేదా 0.72 శాతమే పెరిగింది. అయితే అంతకుముందు ఆర్థిక సంవత్సరం (2021-22)లో రూ.59.75 లక్షల కోట్లకుపైగా పుంజుకున్నది.

ఈ ఆర్థిక సంవత్సరం విశేషాలు14,659.83 పాయింట్లు లేదా 24.85 శాతం ఎగిసిన సెన్సెక్స్,4,967.15 పాయింట్లు లేదా 28.61 శాతం ఎగబాకిన నిఫ్టీ ,రూ.1,28,77,203.77 కోట్లు పుంజుకున్న మదుపరుల సంపద,మార్చి 7న మునుపెన్నడూ లేనివిధంగా 74,119.39 పాయింట్ల ఆల్‌టైమ్ హైని తాకిన సెన్సెక్స్. 22,493.55 పాయింట్ల లైఫ్‌టైమ్‌కు చేరిన నిఫ్టీ,ఇంట్రా-డేలో సెన్సెక్స్ 74,245.17 పాయింట్ల రికార్డు.

# రోహిత్ ఫ్యాన్స్ కొడితే ధోనీ అభిమాని తల పగిలింది..



**ముంబై:** దేశంలో క్రికెట్‌కు ఉన్న ఆధరణ ఏంటో అందరికీ తెలిసిందే. క్రికెటే ఊపిరిగా, మరో మతంగా భావించేవారు ఎంతోమంది ఉన్నారు. ఇక క్రికెటర్ల ఫ్యాన్స్ గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. తమ అభిమాన ఆటగాడిని దైవంతో సమానంగా కొలుస్తుంటారు. తమ సమక్షంలో వారిని ఎవరైనా ఏమన్నా అంటే ఊరుకోరుకదా.. అలాంటిదే మహారాష్ట్రలోని కొల్హాపూర్‌లో జరిగింది.రెండు రోజుల క్రితం హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో ముంబై ఇండియన్స్, సన్‌రైజర్స్ తలపడ్డాయి. ముంబై బౌలర్లపై హైదరాబాద్ బ్యాటర్లు విరుచుకుపడ్డారు. దీంతో ఐపీఎల్ చరిత్రలో అత్యధిక స్కోర్ నమోదుచేసిన జట్టుగా సరికొత్త రికార్డును సృష్టించింది. 277 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేజింగ్ చేయడానికి ముంబై బ్యాట్స్‌మెన్ రోహిత్ శర్మ క్రీజులోకి వచ్చాడు. తన హార్డ్ హిట్టింగ్‌తో 12 బాల్స్‌లోనే 26 రన్స్ చేశాడు. అయితే జట్టు స్కోర్ వేగాన్ని పెంచడంలో భాగంగా హిట్‌మ్యాన్ ఔటయ్యాడు.కాగా, కొల్హాపూర్‌లో మ్యాచ్ చూస్తున్న బండోపంత్ టిబిలే అనే వృద్ధుడు (63) రోహిత్ ఔటైపోయాడు. ఇప్పుడు ముంబై ఎలా గెలుస్తుందంటూ హేళన చేశాడు. ధోనీ ఫ్యాన్ అయిన అతడు.. తమ అభిమాన ఆటగాన్ని హేళన చేయడంతో.. రోహిత్ అభిమానులు బల్వంత్ మహదేవ్, సాగర్ సదాశివ్ ఝూంగ్జీ ఆగ్రహంతో ఊగిపోయారు. కోపంలో బండోపంత్ తలపై కర్రతో కొట్టారు. దీంతో తీవ్రంగా గాయపడిన అంతడు ప్రస్తుతం దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. ఆయన పరిస్థితి విషమంగా ఉందని వైదులు తెలిపారు. కేసు నమోదుచేసిన పోలీసులు.. నిందితులిద్దరిని అరెస్టుచేశారు.

# అమెరికా జట్టులో శాన్వి



అమెరికా మహిళల జాతీయ క్రికెట్ జట్టులో హైదరాబాద్ మూలాలు ఉన్న ఇమ్మడి శాన్వికి చోటు దక్కింది. యూఏఈలో జరుగనున్న వరల్డ్‌కప్ క్వాలిఫయర్స్‌లో పోటీపడే అమెరికా తరఫున శాన్వి ప్రాతినిధ్యం వహిస్తున్నది. 15 ఏండ్ల శాన్వి 2020లో శాన్‌రామన్ యూత్ క్రికెట్ అసోసియేషన్ కాలిఫోర్నియా తరఫున క్రికెట్‌లో అరంగేట్రం చేసింది. అండర్-13 అరంగేట్రంలోనే 9 వికెట్లు తీసి సత్తాచాటింది. ఇటీవల జరిగిన శాన్‌డియాగో టీ20 టోర్నీలో 10 వికెట్లు పడగొట్టి జాతీయ జట్టుకు ఎంపికైంది. హైదరాబాద్‌కు చెందిన కోచ్ జగదీశ్‌రెడ్డి శిక్షణలో శాన్వి మరింత రాటుదేలింది. 1997లో కాలిఫోర్నియాలో స్థిరపడ్డ తండ్రి రమేశ్ ప్రసుత్తం సిస్కో సిస్టమ్స్‌లో ఉద్యోగం చేస్తున్నారు.

# విహారికి షోకాజ్ నోటీసులు



**విశాఖపట్నం:** భారత క్రికెటర్, ఇటీవలే ముగిసిన రంజీ సీజన్ దాకా ఆంధ్రా క్రికెట్ జట్టుకు సారథిగా వ్యవహరించిన తెలుగు క్రికెటర్ హనుమా విహారికి ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) షోకాజ్ నోటీసులు పంపించింది. రంజీ ట్రోఫీ క్వార్టర్స్‌లో మధ్య ప్రదేశ్ చేతిలో ఓడిపోగానే విహారి.. సోషల్ మీడియా వేదికగా తాను కెప్టెన్‌గానే గాక ఆటగాడిగానూ ఆంధ్రా జట్టుకు రాజీనామా చేస్తున్నానని, ఇక మళ్లీ ఆ జట్టుకు ఆడబోనని రాసుకొచ్చాడు.దీనిపై నెల రోజుల తర్వాత ఏసీఏ తాజాగా నోటీసులు పంపుతూ.. విహారి అప్పుడు అలా ఎందుకు స్పందించాల్సి వచ్చిందో వివరణ ఇవ్వాలని వాటిలో పేర్కొంది. ఇదిలా ఉంటే సహచర ప్లేయర్ విహారితో అమర్యాదకరంగా ప్రవర్తించడం ఈ వివాదానికి కారణమైన సంగతి తెలిసిందే.

# గ్లోబల్ మార్కెట్లో ఐటెల్ ఎస్24.. ఇవీ స్పెషిఫికేషన్స్..!



స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ ఐటెల్ తన ఐటెల్ ఎస్24 ఫోన్‌ను గ్లోబల్ మార్కెట్లో ఆవిష్కరించింది. మీడియాటెక్ హెలియో ప్రాసెసర్‌తో వస్తున్నది. త్రీ ర్యామ్ విత్ స్టోరేజీ కాన్ఫిగరేషన్స్, మూడు కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. నేచురల్ లైట్ మీద పడినప్పుడు ఫోన్ బ్యాక్ ప్యానెల్ కలర్ చేంజ్ అయ్యేలా 'కలర్ చేంజింగ్ ఫోటోక్రోమింగ్ టెక్నాలజీ'తో వస్తున్నది. భారత్ మార్కెట్లో ఎప్పుడు ఆవిష్కరిస్తారన్న సంగతి వెల్లడించలేదు.ఐటెల్ ఎస్24 ఫోన్ 4జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ, 8 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ, 8 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్లు అందుబాటులో ఉన్నాయి. కోస్ట్ లైన్, డాన్ వైట్, స్టారీ బ్లాక్ కలర్స్ ఆప్షన్లలో లభిస్తుంది. ఐటెల్ ఎస్24 ఫోన్ 6.6 అంగుళాల హెచ్డీ+ స్క్రీన్ విత్ 90 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటు కలిగి ఉంటుంది. 480 నిట్స్ పీక్ బ్రైట్ నెస్ ఉంటుంది. మీడియాటెక్ హెలియో జీ91 ఎస్వోసీ ప్రాసెసర్ తో ఫోన్ పని చేస్తుంది.108-మెగాపిక్సెల్ శాంసంగ్ ఐఎస్ఓసీఈఎల్ఎల్ హెచ్ఎం6 సెన్సర్ విత్ ఎఫ్/1.6 అపెర్చర్, 3ఎక్స్ సెన్సర్ జూమ్, ఎలక్ట్రానిక్ ఇమేజ్ స్టెబిలైజేషన్ (ఈఐఎస్), క్యూవీజీఏ డెప్త్ సెన్సర్, ఎల్ఈడీ ఫ్లాష్ యూనిట్ మద్దతుతో పని చేస్తుంది.

సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 8-మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా విత్ డైనమిక్ బార్ ఫీచర్ ఉంటుంది. ఈ డైనమిక్ బార్ ఫీచర్.. బ్యాటరీ చార్జింగ్, ఇన్ కమింగ్ కాల్ అలర్ట్స్ అందిస్తుంది. ఆండ్రాయిడ్ 14 బేస్డ్ ఐటెల్ ఓఎస్ 13 వర్షన్ తో పని చేస్తుంది. 18వాట్ల వైర్డ్ ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుంది. 40 నిమిషాల్లో 50 శాతం చార్జింగ్ అవుతుంది. 4జీ, యూఎస్బీ టైప్-సీ పోర్ట్ కనెక్టివిటీ కలిగి ఉంటుంది. సెక్యూరిటీ కోసం సైడ్ మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ సెన్సర్ కూడా ఉంటది.

# ఆఫీస్ స్పేస్ కోతతో రూ. 10,000 కోట్లు ఆదా : వ్యయ నియంత్రణ చర్యలపై అమెజాన్ ఫోకస్




ఆఫీస్ స్పేస్‌ను కుదించడం ద్వారా రాబోయే కొన్నేండ్లలో రూ. 10,000 కోట్లు ఆదా చేయాలని ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్ యోచిస్తోంది. వ్యయ నియంత్రణ చర్యల్లో భాగంగా ఆఫీస్ స్పేస్‌ను మెరుగ్గా వినియోగించుకోవడం ద్వారా నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకునేందుకు అమెజాన్ కసరత్తు సాగిస్తోంది. అమెజాన్ ప్రస్తుతం ఆఫీస్ వ్యాకెన్సీ రేటు 34 శాతంగా ఉంది. దీన్ని మెరుగ్గా నిర్వహించేందుకు లీజులు సహజంగా ముగియడానికి అనుమతించడం, కొన్ని కార్యాలయ అంతస్తుల వినియోగాన్ని నిలిపివేయడంతో పాటు ఎంపిక చేసిన భవనాల కోసం ఒప్పందాల ముందస్తు ముగింపులపై చర్చలు జరపడం వంటివి ఉన్నాయి.ఈ చర్యల ద్వారా కార్యాలయాల కసరత్తు సాగిస్తోంది.

## నాకు కూడా పెళ్లి చేసుకోవాలని ఉంది

### : విజయ్ దేవరకొండ



టాలీవుడ్ నటుడు విజయ్ దేవరకొండ మృణాళ్ ఠాకూర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'ఫ్యామిలీ స్టార్' పరశురాం ఈ సినిమాకు దర్శక త్వం వహిస్తుండగా.. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తు న్నారు. ఈ సినిమా ఏప్రిల్ 05న ప్రేక్షకుల ముం దుకు రానుంది. అయితే విడుదల తేదీ దగ్గరపడు తుండటంతో మేకర్స్ ప్రమోషన్స్ మొదలుపెట్టారు. ఈ నేపథ్యంలోనే తమిళనాడులో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో విజయ్ దేవరకొండ, దిల్ రాజ్ పాల్గొన్నారు.అయితే ఈ ప్రెస్‌మీట్‌లో విజ య్ దేవరకొండ సినిమాతో పాటు తన పెళ్లి గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. యూ నివర్సల్ కంటెంట్‌తో 'ఫ్యామిలీస్టార్' వస్తుంది. ప్రేక్షకులకు ఈ సినిమా తప్పకుండా నచ్చుతుంది. ఏప్రిల్ 5న తెలుగు, తమిళ భాషల్లో విడు దల చేస్తున్నాం. రెండు వారాల తర్వాత మలయాళం, హిందీ భాషల్లో విడుదల చేస్తున్నాం. ఇక పెళ్లి గురించి చెప్పాలంటే.. నాకు కూడా పెళ్లి చేసుకోవాలని ఉంది. ప్రేమ వివాహమే చేసుకుంటా.. అలాగే నా పేరెంట్స్‌కు ఆ అమ్మాయి తప్పక నచ్చాలి అంటూ విజయ్ తెలిపాడు.


## అప్పుడప్పుడు తాగితే అలవాటు.. ఎప్పుడూ తాగితే వ్యసనం.. ఇంట్రెస్టింగ్‌గా 'శ్రీరంగనీతులు' ట్రైలర్




టాలీవుడ్ యువ నటులు సుహాస్, కార్తీక్‌రత్నం, రుహానిశర్మ, విరాజ్ అశ్విన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం శ్రీరం గనీతులు ఈ సినిమాకు ప్రవీణ్ కుమార్ వీఎస్ఎస్ దర్శకత్వం వహిస్తు ండ గా.. రాధావి ఎంటర్‌టైన్‌మెంట్స్ పతా కంపై వెంకటేశ్వరరావు బల్మూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి టీజర్‌తో పాటు ఫస్ట్ సింగిల్ విడుదల చేయగా.. మంచి స్పందన లభించింది. ఇదిలావుంటే తాజాగా మూవీ నుంచి మేకర్స్ ట్రైలర్ విడుదల చేశారు.యువతరం భావోద్వేగాలతో, సినిమాలోని పాత్రలతో తమను తాము ఐడెంటిఫై చేసుకునే కథలతో, సహజంగా సాగే మాటలు, మనసుకు హత్తుకునే సన్నివేశాలతో వచ్చే సినిమాలు చాలా అరుదుగా వుంటాయి. సరిగ్గా అలాంటి సినిమానే ఈ చిత్రం అని ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. ఇక త్వరలోనే సినిమా విడుదల తేదీని ప్రకటిస్తాం అని చిత్రయూనిట్ తెలిపింది. ఈ చిత్రానికి డీఓపీ: టీజో టామీ, సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్, అజయ్ అరసాడ, ఎడిటింగ్: శశాంక్ ఉప్పుటూరి.



# మరింత ఆలస్యంగా ఓటీటీలోకి 'ప్రేమలు'.. కారణం అదే!



మలయాళం నుంచి వచ్చి తెలుగులో బ్లాక్ బస్టర్ అయిన చిత్రం ప్రేమలు . తెలంగాణ, హైదరాబాద్ బ్యాక్‌డ్రాప్‌లో రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా వచ్చిన ఈ చిత్రం మాలీవుడ్‌లో విడుదలై ఒక్క కేరళలోనే రూ.100 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఇక ఇదే సినిమాను తెలుగులో రాజమౌళి తనయుడు ఎస్ఎస్ కార్తికేయ ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చాడు. మార్చి 08న తెలుగులో విడుదలైన ఈ చిత్రం ఇక్కడ కూడా పాజిటివ్ రెస్పాన్స్‌తో మంచి విజయాన్ని అందుకోవడమే కాకుండా.. ఇప్పటివరకు తెలుగులో రూ.15 కోట్లకు పైగా వసూళ్లను తీసుకువచ్చింది. అయితే ఈ సినిమా ఓటీటీ అనౌన్స్‌మెంట్ వచ్చిన విషయం తెలిసిందే.ప్రముఖ ఓటీటీ వేదిక డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ఈ సినిమా మార్చి 29 నుంచి మలయాళంతో పాటు తెలుగు, తమిళ భాషల్లో స్ట్రీమింగ్ కానున్నట్లు మేకర్స్ మొదట ప్రకటించిన విషయం తెలిసిందే. కానీ అనుకోని కారణాల వల్ల ఈ సినిమా ఓటీటీ వాయిదా పడినట్లు తెలుస్తుంది. ప్రస్తుతం తమిళ తెలుగు వెర్షన్స్‌లో థియేటర్లలో ఆడుతున్న సమయంలో ఓటీటీకి రిలీజ్ చేయడం సబబు కాదని భావించిన నిర్మాతలు ఈ సినిమా ఓటీటీ డేట్‌ను కొన్ని రోజులు వాయిదా వేయమని కోరినట్లు తెలుస్తుంది. కాగా ఈ సినిమా ఓటీటీ డేట్‌పై త్వరలోనే మరో కొత్త డేట్‌ను ప్రకటించనున్నారు.ప్రముఖ మలయాళ నటుడు ఫహద్ ఫాజిల్ నిర్మించిన ఈ సినిమాను గిరీష్ ఏడీ దర్శకత్వం దర్శకత్వం వహించగా.. నస్లేన్, మమితా, అల్తాఫ్ సలీమ్, మీనాక్షి రవీంద్రన్, అఖిల భార్గవన్ ప్రధాన పాత్రలు పోషించారు. అయితే ఈ సినిమా షూటింగ్ సగానికి పైగా హైదరాబాద్‌లోనే జరుపుకోవడం విశేషం. కేరళ నుంచి తెలంగాణకు జాబ్ చేయడానికి వచ్చిన మలయాళీలు ఇక్కడ ఎలా ఉన్నారు అనే చిన్న కాన్సెప్ట్‌తో ఈ సినిమా వచ్చింది.

## లేడీ అవతార్‌లో విశ్వక్‌సేన్.. 12 టైటిల్ ఇదేనట..!





ఇటీవలే గామి సినిమాతో సూపర్ సక్సెస్ అందుకున్నాడు మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ . త్వరలోనే ఈ సినిమా ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది. కాగా నేడు విశ్వక్ సేన్ బర్త్ డే సందర్భంగా వరుస అనౌన్స్‌మెంట్లు లైన్‌లో ఉన్నాయి. కాగా వీటిలో ఒకటి 12. ఈ చిత్రాన్ని భగవంత్ కేసరి లాంటి బ్లాక్ బస్టర్ హిట్టందించిన షైన్ స్క్రీన్స్ బ్యానర్ నిర్మించనుంది. ఆమె ప్రపంచాన్ని పరిచ యం చేయబోతన్నాం అంటూ మేకర్స్ స్టన్నింగ్ అప్‌డేట్ అందించారు. తాజా ప్రాజెక్ట్‌లో తాను లేడీ గెటప్‌లో కనిపిం చబోతున్నట్టు గామి ప్రమోషనల్ ఈవె ెంట్‌లో ఇప్పటికే చెప్పాడు విశ్వక్‌సేన్.కొత్త దర్శకుడు ఈ ప్రాజెక్ట్‌ను రామ్ నారాయణ్ చేయబోతుండగా.. లైలా టైటిల్‌ను ఫైనల్ చేసినట్టు ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. అంతేకాదు ఈ చిత్రంలో ఆకాంక్ష శర్మ ఫీ మేల్ లీడ్ రోల్‌లో కనిపించబోతుందని ఇన్‌సైడ్ టాక్. తనిష్క్ బాగ్చి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించగా.. రిచర్డ్ ప్రసాద్ సినిమాటోగ్రఫర్‌గా పనిచేస్తు న్నా రు. నేడు సాయంత్రం 04:05 గం టలకు ఆమె ప్రపంచాన్ని పరిచయం చేయ బోతున్నాం అంటూ మేకర్స్ స్టన్నింగ్ అప్‌డేట్ అందించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన మరిన్ని వివరాలపై ఇవాళ సాయంత్రం క్లారిటీ రానుందేమో చూడాలి మరి.విశ్వక్‌సేన్ మరోవైపు రవితేజ ముళ్లపూడి (డెబ్యూ) దర్శకత్వం వహిస్తున్న విశ్వక్ సేన్ 10 నటిస్తున్నాడు. ఈ చిత్ర ంలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. హై ఫోర్స్ ఇంజిన్ త్వరలోనే షురూ అవుతుంది..

ఫన్ రైడ్ కోసం రెడీగా ఉండండి.. అంటూ మేకర్స్ ఇప్పటికే రిలీ జ్ చేసిన పోస్టర్లకు మంచి స్పందన వ స్తోంది ఈ చిత్రాన్ని ఎస్ఆర్‌టీ ఎంట ర్‌టైన్ మెంట్స్ బ్యానర్‌పై రామ్ తల్లూరి నిర్మిస్తున్న ఈ మూవీకి జేక్స్ బిజోయ్ సంగీతం అంది స్తున్నాడు.విశ్వక్ సేన్ దీంతోపాటు ఛల్ మోహన్ రంగ ఫేం కృష్ణ చైతన్య దర్శక త్వంలో విశ్వక్ సేన్ 11 ప్రాజెక్ట్ గ్యాంగ్స్ ఆఫ్ గోదావ రినటిస్తున్నాడు.

శ్రీకర స్టూడి యోస్ సమర్పణలో సితార సంస్థ బ్యాన ర్‌తో కలిసి ఫార్చ్యూన్ ఫోర్ బ్యానర్‌పై తెరకె క్కిస్తున్నారు. ఈ మూవీలో నేహా శెట్టి, అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్ లో నటి స్తున్నారు.

# మెకానిక్ రాకీగా విశ్వక్‌సేన్..

## స్టన్నింగ్ టైటిల్, ఫస్ట్ లుక్ వైరల్



టాలీవుడ్ హీరో విశ్వక్‌సేన్ నటిస్తున్న తాజా చిత్రాల్లో ఒకటి విశ్వక్ సేన్ 10 . రవితేజ ముళ్లపూడి (డెబ్యూ) దర్శకత్వం వహిస్తున్నాడు. విశ్వక్‌సేన్ చేతిలో పానను పట్టుకొని పైకి చూపిస్తున్న స్టిల్‌తో ఇప్పటికే అప్‌డేట్ అందించారు మేకర్స్. ఇవాళ విశ్వక్‌సేన్‌కు పుట్టినరోజు శు భాకాంక్షలు తెలియజేస్తూ.. ఈ మూవీ టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ మూవీకి మెకానిక్ రాకీ టైటిల్‌ను ఫైనల్ చేశారు.తాజా టైటిల్ లుక్ చూస్తుంటే మాస్ కా దాస్ తనలోని ఫన్ యాంగిల్‌తో ఈ సారి బాక్సాఫీస్ గట్టిగానే దండయాత్ర చేసేందుకు రెడీ అవుతున్నట్టు అర్థమవుతోందంటున్నారు సినీ జనాలు. ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. హై ఫోర్స్ ఇంజిన్ త్వరలోనే షురూ అవుతుంది..ఫన్ రైడ్ కోసం రెడీగా ఉండండి.. అంటూ రిలీజ్ చేసిన పోస్టర్లకు మంచి స్పందన వస్తోంది. ఈ చిత్రాన్ని ఎస్ఆర్‌టీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రామ్ తల్లూరి నిర్మిస్తుండగా.. జేక్స్ బిజోయ్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.విశ్వక్ సేన్ దీంతోపాటు ఛల్ మోహన్ రంగ ఫేం కృష్ణ చైతన్య దర్శకత్వంలో విశ్వక్ సేన్ 11 సినిమాగా వస్తున్న గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి నటిస్తున్నాడు. ఈ ప్రాజెక్ట్‌ను శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార సంస్థ బ్యానర్‌తో కలిసి ఫార్చ్యూన్ ఫోర్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్నారు. నేహా శెట్టి, అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్ లో నటిస్తున్నారు. మరోవైపు రామ్ నారాయణ్ దర్శకత్వంలో %యూ%12 చిత్రంలో నటిస్తున్నాడు. షైన్ స్క్రీన్స్ బ్యానర్ నిర్మించనుంది. ఈ మూవీ అప్‌డేట్ నేడు సాయంత్రం 04:05 గంటలకు రానుంది.

## జనం కోసం బతికితే చచ్చాక కూడా బతికే ఉంటాం.. ప్రతినిధి 2 టీజర్



నారారోహిత్ కాంపౌండ్ నుంచి లాంగ్ గ్యాప్ తర్వాత వస్తున్న చిత్రం ప్రతినిధి 2 . జర్నలిస్ట్ మూర్తి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన ప్రతి నిధి 2 కాన్సెప్ట్ పోస్టర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ముందుగా అంది ంచిన అప్‌డేట్ ప్రకారం టీజర్‌ను లాంఛ్ చేశారు మెగాస్టార్ చిరంజీవి. ఈ సందర్భంగా చిత్రయూనిట్‌కు ఆల్ ది బెస్ట్ చెప్పాడు. టీజర్‌లో వచ్చే జనం కోసం బతికితే చచ్చాక కూడా జనంలో బతికే ఉంటామనే డైలాగ్స్ అందరినీ ఆకట్టుకుంటున్నాయి. సమకాలీన రాజకీయాలపై ప్రశ్నలు సంధించే సమస్య పరిష్కారం దిశగా పక్కా పొలిటికల్ జోనర్‌లో రాబోతుందనిఒక వ్యక్తి అన్ని అసమానతలకు వ్యతిరేకంగా మరోసారి నిలబడితే.. అంటూ బ్యాక్ సైడ్ చేతులు పట్టుకున్న లుక్‌ను విడుదల చేయగా..నెట్టింట వైరల్ అవుతోంది. పొలిటికల్ బ్యాక్ డ్రాప్ కథాంశంతో తెరకెక్కిన ప్రతినిధి బాక్సాఫీస్ వద్ద కమర్షియల్‌గా ఆశించిన స్థాయిలో సక్సెస్ అందుకోలేకపోయింది. కానీ టీవీలో ఈ చిత్రానికి మంచి స్పందన వచ్చింది. సుదీర్ఘ కాలం తర్వాత నారా రోహిత్ రీ ఎంట్రీ ఇస్తున్న సినిమా కావడం.. అది కూడా ఫైర్ బ్రాండ్ మూర్తి డైరెక్షన్‌లో వస్తుండటంతో అంచనాలు అమాంతం పెరిగిపోతున్నాయి.

# సూర్య 44 ఎలా ఉండబోతుందో నిర్మాత మాటల్లోనే..



కోలీవుడ్ స్టార్ హీరో సూర్య బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. ప్రస్తుతం శివ దర్శకత్వంలో కంగువ సినిమా చేస్తుండగా.. పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రం షూటింగ్ దశలో ఉంది. కాగా మరోవైపు ఆకాశం నీ హద్దురా ఫేమ్ సుధా కొంగరతో సూర్య43కి కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. దీనికి సంబంధించిన అప్‌డేట్ రావాల్సి ఉంది. కాగా ఈ రెండు ప్రాజెక్టులు లైన్‌లో ఉండగానే తమిళ సూపర్ స్టార్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజుసూర్య 44 సినిమా చేసేందుకు ఓకే చెప్పాడు సూర్య. తాజాగా ఈ ఇంట్రెస్టింగ్ సినిమాకు సంబంధించిన కొత్త అప్‌డేట్ తెరపైకి వచ్చింది.ఈ మూవీ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ అశోక్ మాట్లాడుతూ.. ఈ ప్రాజెక్టు తక్కువ సమయంలోనే ఓకే అయింది. ఈ మూవీ షూటింగ్ త్వరలోనే షురూ కానుంది. నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణులను కార్తీక్ సుబ్బరాజు ఫైనల్ చేస్తారని చెప్పారు. అంతేకాదు తాజా టాక్ ప్రకారం సూర్య 44 మల్టీస్టారర్‌గా వచ్చే అవకాశాలున్నాయి. సినిమా ప్లాట్‌ను కార్తీక్ సుబ్బరాజు ఇప్పటికే సిద్ధం చేశాడట. ఈ చిత్రాన్ని 2025 పొంగళ్ కానుకగా విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నట్టు ఇన్‌సైడ్ టాక్. సూర్య 44 ఏ జోనర్‌లో రాబోతుందనే దానిపై రాబోయే రోజుల్లో క్లారిటీ రానుందని సమాచారం.

Owner, Editor, Printed & Published : Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews@gmail.com, e-mail : gbuchireddy79@gmail.com